మనసులోమాట
KANCHARLA
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
శనివారం 23 మే 2026
పేజీలు : 16

పోలీసు సంక్షేమంతో పాటు

హోంగార్డ్స్‌కు ఆరోగ్య భీమా

తీసుకువచ్చిన సీపీకి అభినందనలు..- రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత

3లో

విశాఖపట్నం, పోలీసు సంక్షేమంతో పాటు, హోంగార్డ్స్ శ్రేయస్సు కోసం ఆరోగ్య భీమా తీసుకువచ్చిన సీపీకి రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అభినందనలు తెలిపారు. శుక్రవారం పోలీస్ కమిషనరేట్ లో ఏర్పాటుచేసిన హోంగార్డ్స్ ఆరోగ్య భీమా పథకాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన హోంమంత్రి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె హోంగార్డ్స్ కుటుంబాలకు ఆరోగ్య బీమా బాండ్లను అందజేశారు. అలాగే పోలీస్ కమిషనరేట్ లో రెండు పోలీస్ వాహనాలను ప్రారంభించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ పోలీసులు 24 గంటలు విధులలో ఉంటారని, అందుచేతనే పోలీస్ విభాగంలో అధికారి నుంచి క్రింది స్థాయి సిబ్బంది వరకు భరోసా కల్పిస్తున్నామన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి

నిరుపేదలకు ఒక వరం

స్పీకర్ అయ్యన్నపాత్రుడు

2లో

నాతవరం మే22(మనసులో మాట):ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని, ప్రజాసేవయే పరమావధిగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. శుక్రవారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

ప్రసవం కోసం

రాత్రంతా ప్రయాస!

మూడు కిలోమీటర్లు డోలిమోత!

అంబులెన్స్ లేక ప్రైవేట్ ఆటోలో జిల్లా ఆస్పత్రికి తరలింపు!

2లో

హుకుంపేట మండలం గత్తుం పంచాయతీ దుర్గం గ్రామంలో గర్భిణీ స్త్రీని ప్రసవం కోసం రాత్రంతా తీవ్ర ఇబ్బందుల మధ్య ఆస్పత్రికి తరలించిన ఘటన గురువారం వెలుగుచూసింది. గ్రామానికి రహదారి, అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గర్భిణిని మూడు కిలోమీటర్లు డోలిలో మోసుకెళ్లాల్సి వచ్చింది. కాపాడాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

ప్రజలకు చేరువగా

ప్రభుత్వం

- సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఎస్. సేధు మాధవన్

3లో

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ప్రజలనుంచి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని రాజాం నియోజకవర్గంలోని కంచరాం గ్రామంలో శుక్రవారం నిర్వహించారు.

అభివృద్ధిపై టిడిపి ఇన్‌చార్జిసమీక్ష

గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజవర్గం ఇన్చార్జి రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షన నియోజవర్గం అనుబంధ కమిటీ ప్రెసిడెంట్ ప్రధానకార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఈ సందర్భంగా ప్రసాదు శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖపట్నం అంతర్జాతీయ స్థాయి గుర్తింపు ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది. ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు.

4లో

ఆముదాలవలసను

అందాలవలస చేస్తాం

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

8లో

డబ్బులు పంచే ఆలోచనతో కాకుండా.. సంపద పెంచే ఆలోచనతో కూటమి సర్కారు ముందుకు వెళుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శుక్రవారం నాడు ఆముదాలవలస నియోజకవర్గం పరిధిలో స్థానిక ఎమ్మెల్యే, పియూసి చైర్మన్ కూన రవికుమార్ తో కలసి ఆయన పర్యటించారు. తొలుత వంజగి దగ్గర శ్రీ వెంకటేశ్వర ఆలయంలో 15వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, యజ్ఞ పూర్ణాహుతి కారక్రమంలో పాల్గొన్నారు.

నర్సీపట్నం వాసికి

ఆర్యవైశ్య మహాసభ

రాష్ట్ర కార్యవర్గంలో స్థానం

4లో

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అనకాపల్లి జిల్లా నుంచి 2026-2028 కాలానికి రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యుడిగా నర్సీపట్నానికి చెందిన పద్మనాభుని బాల కన్నయ్యశెట్టిని నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు యలమర్తి నర్సింగరావు అధికారికంగా ప్రకటించారు.

ధ్యానం వలన ఒత్తిడి తగ్గి

మానసిక ప్రశాంతత లభిస్తుంది

4లో

నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు - మూడు రోజులపాటు పోలీసులకు ఉచిత "హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్" శిక్షణ

ప్రతిరోజూ క్రమం తప్పకుండా యోగ, ధ్యానం చేయడం వలన మానసిక ఒత్తిడి తగ్గి, ప్రశాంతత లభిస్తుందని నర్సీపట్నం డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాసరావు అన్నారు.

పనసబంధ, కిన్నెర లోవ గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలి

ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్- డోలిమొత్తలు అరికట్టాలి

పాడేరు రూరల్ (హుకుంపేట) మే 22 మనసులో మాట :హుకుంపేట మండలం తిగలవలస పంచాయతీ పరిధిలోని పనసబంధ, కిన్నెర లోవ పీవీటీజీ గిరిజన గ్రామాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులతో కలిసి ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఐటిడిఏ పీవో ఆదిత్య వర్మకు వినతిపత్రం అందజేసినట్లు సంఘ నాయకులు టి.కృష్ణారావు, ఎస్.చంద్రబాబు, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కే.రాధాకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ, పనసబంధ, కిన్నెర్లోవ గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, రోగులు వైద్య సేవలు పొందేందుకు ఆసుపత్రులకు వెళ్లడంలో తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు.అలాగే నిత్యావసర సరుకులు గ్రామాలకు తీసుకురావడం, అటవీ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించడం కూడా కష్టతరంగా మారిందని తెలిపారు. పీఎం జన్మన్ పథకం కింద పనసబంధ, కిన్నెర్లోవ గ్రామాల్లో 65 నుంచి 70 గృహాలు మంజూరైనా నిర్మాణ సామగ్రి తరలించలేక గృహనిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయని పేర్కొన్నారు.

కాబట్టి తక్షణమే రహదారి సౌకర్యం కల్పించి గిరిజన గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ఆసు, చంద్రబాబు, మేజిక్ బస్ ఎన్జీఓ ప్రతినిధులు ఈశ్వర్, మంగరాజు, బాబూరావు, నాగేశ్వరరావు, శ్రీను, లింగన్న, రాజమ్మ, లక్ష్మి, నయనతారతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రసవం కోసం రాత్రంతా ప్రయాస!

మూడు కిలోమీటర్లు డోలిమోత!-అంబులెన్స్ లేక ప్రైవేట్ ఆటోలో జిల్లా ఆస్పత్రికి తరలింపు!

హుకుంపేట మే 22 మనసులో మాట:హుకుంపేట మండలం గత్తుం పంచాయతీ దుర్గం గ్రామంలో గర్భిణీ స్త్రీని ప్రసవం కోసం రాత్రంతా తీవ్ర ఇబ్బందుల మధ్య ఆస్పత్రికి తరలించిన ఘటన గురువారం వెలుగుచూసింది. గ్రామానికి రహదారి, అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గర్భిణిని మూడు కిలోమీటర్లు డోలిలో మోసుకెళ్లాల్సి వచ్చింది.

దుర్గం గ్రామానికి చెందిన జన్ని నూకలమ్మ (27)కు గురువారం రాత్రి ప్రసవ వేదనలు ప్రారంభమయ్యాయి. ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు రాత్రి 7 గంటల నుంచే కుటుంబ సభ్యులు, ఆశా వర్కర్ వాహనం కోసం ప్రయత్నించారు. ఉప్ప పీహెచ్‌సీ వైద్య సిబ్బందిని సంప్రదించగా అంబులెన్స్ అందుబాటులో లేదని, వెంటనే ఆస్పత్రికి తరలించాలని మాత్రమే సూచించినట్లు బాధితులు తెలిపారు.

దీంతో గ్రామస్తులు గర్భిణిని డోలిలో మోసుకుంటూ సుమారు మూడు కిలోమీటర్లు గత్తుం వరకు తీసుకువచ్చారు. అక్కడ నుంచి కూడా వాహనం దొరకక కిమిడిపుట్టు గ్రామం నుంచి ప్రైవేట్ ఆటోను రూ.2,000 కిరాయికి మాట్లాడుకుని అర్ధరాత్రి సమయంలో పాడేరు జిల్లా ఆస్పత్రికి చేరుకున్నారు. ఆస్పత్రికి చేరిన రెండు గంటల వ్యవధిలోనే నూకలమ్మ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం తల్లి, శిశువు క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

"ఆటో దొరకకపోయినా, డబ్బులు లేకపోయినా ఇంట్లోనే ప్రసవం జరిగేదేమో" అంటూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికీ అంబులెన్స్ సౌకర్యాల కొరత తీవ్రంగా ఉందని, అత్యవసర సమయాల్లో ప్రజలు డోలీలపైనే ఆధారపడాల్సి వస్తోందని గ్రామస్తులు తెలిపారు.

ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖపై కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ మారుమూల గిరిజన గ్రామాల్లో మాత్రం ఆ సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదని విమర్శించారు. ప్రతి పీహెచ్‌సీలో అంబులెన్స్‌లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుని గిరిజన ప్రాంత ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

బొబ్బిలి ఎంపీడీవో కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే బేబీనాయన

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎజెండాగా తీసుకుని ప్రతి అర్జీని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం: బేబీనాయన

బొబ్బిలి, మే 22,(మనసు లో మాట):బొబ్బిలి నియోజకవర్గం, బొబ్బిలి మండల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉదయం గౌరవ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రీవెన్స్ నిర్వహించారు.. బొబ్బిలి మండలానికి సంబంధించి పలు గ్రామాలకు చెందిన ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ అర్జీలను ఎమ్మెల్యేబేబీ నాయన కి అందజేయగా, తక్షణమే సమబంధిత అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనంతరం, ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలుమేరకు, నియోజకవర్గ పరిధిలో పలు దీర్ఘకాలిక మరియు స్వల్ప కాలిక సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.. ప్రతి సమస్యను పి. జి. ఆర్. ఎస్.లో నమోదు చేసి, ప్రణాళికా బద్ధంగా వాటిని పరిష్కరిస్తామని తెలియజేశారు..ఈ కార్యక్రమం ద్వారా ఈరోజు వచ్చిన 152 అర్జీలను (హౌసింగ్ – 1, రెవిన్యూ – 28, పంచాయితీ రాజ్ – 57, ఆర్. డబ్లు.

ఎస్.– 14, ఇరిగేషన్ – 9, వ్యవసాయశాఖ – 1, విద్యుత్ శాఖ – 11, ఎంపీడీవో – 14, ఏం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ – 5, ఆర్‌డబీ – 3, ఎస్. ఎస్. ఏ. – 3, ఇతరులు – 6) పరిశీలించి సంబంధిత అధికారులు వాటిని ఒకటి రెండు వారాల గడువులో పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ గ్రీవెన్స్ లో ఎమ్మార్వో ఎం.శ్రీను , ఎంపీడీవో రవికుమార్ , రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖ, విద్యుత్ శాఖ, హౌసింగ్, పోలీసు శాఖ, ఇరిగేషన్ మొదలగు శాఖల అధికారులు, పలు పంచాయితీల ప్రజా ప్రతినిధులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

అనంతరం, గజపతినగరం ప్రభుత్వ బాలికల పాఠశాలలో(బొబ్బిలి ఏం. ఈ. ఓ. రమేష్ గారు హెచ్. ఏం. గా పనిచేస్తున్న స్కూల్) చదివి 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను ఎమ్మెల్యే బేబీనాయన సత్కరించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఒక వరం: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నాతవరం మే22(మనసులో మాట):ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని, ప్రజాసేవయే పరమావధిగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. శుక్రవారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని నాతవరం మండలానికి చెందిన నలుగురికి, గొలుగొండ మండలానికి చెందిన ఒకరికి, మాకవంపాలెం మండలానికి చెందిన ఐదుగురికి, నర్సీపట్నం రూరల్ పరిధిలో ఒకరికి, మున్సిపాలిటీ పరిధిలో ఇద్దరికి చొప్పున.. మొత్తం 13 మంది బాధితులకు రూ. 7,29,692 విలువైన చెక్కులను స్పీకర్ అందజేశారు.

ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరంలా మారిందని కొనియాడారు. నర్సీపట్నం నియోజకవర్గంలో ఇప్పటివరకు 199 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 1 కోటి 82 లక్షల 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఈ నిధి ద్వారా అందించగలిగామని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా భవిష్యత్తులోనూ ప్రత్యేక చొరవ చూపుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, అనకాపల్లి పార్లమెంట్ అధికార ప్రతినిధి లాలం శ్రీ రంగం స్వామి, అడిగర్ల నాని బాబు, టీడీపీ మండల అధ్యక్షులు సుకల నాయుడు, నందిపల్లి వెంకటరమణ, ఆర్ వై పాత్రుడు, రావనపల్లి నీటి సంఘం ప్రెసిడెంట్ రాజేశ్వరరావు, పలువురు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుండి మునగపాక లో జరిగే

రైతు మహా సభలను జయప్రదం చేయాలి

- ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు

మునగపాక, మే 22, మనసులో మాట:ఈనెల 23, 24 తేదీలలో స్థానిక రాధాకృష్ణ ఫంక్షన్ హాల్లో జరిగే 9వ అనకాపల్లి జిల్లా రైతు మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు పిలుపునిచ్చారు.ఈ మేరకు గురువారం మహాసభలకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు.సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ నేడు వ్యవసాయం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందన్నారు.ఇతర దేశాల్లో వ్యవసాయ రంగానికి సబ్సిడీలు పెంచుతుంటే మనదేశంలో వాటిని తగ్గించి రైతులను సంక్షోభంలో నెడుతున్నారని ఆరోపించారు.చెరుకు పండించాలంటే ఎకరానికి రైతుకు రూ.50 వేలు,వరికి 35 వేలు ఖర్చుపెట్టి సేద్యం చేస్తే గిట్టుబాటు ధరలు లేక వ్యవసాయం పండించలేని దుస్థితి ఎదురవుతుందన్నారు.పోరాడి సాధించుకున్న ఉచిత విద్యుత్తును ఎత్తివేసేందుకు ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు.రైతాంగం ఏ పంటలో పండించాలో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు.కుటుంబం మొత్తం శ్రమించి పసుదానా,గడ్డికి పెట్టుబడి పెట్టి పాలు ఉత్పత్తి చేస్తుంటే పాల ధర తగ్గించి కనీసం ఏ విధమైన సబ్సిడీలు ఇవ్వకుండా పాల రైతుల శ్రమను డైరీలు దోచుకుంటున్నాయి అన్నారు.రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభలో తగు నిర్ణయాలు,తీర్మానాలు చేయడం జరుగుతుంది కావున జిల్లా వ్యాప్తంగా రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్.బ్రహ్మాజీ,టెక్కలి జగ్గారావు,పొలిమేర రాము,చిరంజీవి,నాయుడు,పెంటకోట వెంకట అప్పారావు,సయ్యద్ నాయుడు,సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చాపరాయి గెడ్డలో స్నానానికి దిగి గిరిజనుడి మృతి

డుంబ్రిగుడ, మే 22 మనసులో మాట: పర్యాటక కేంద్రం చాపరాయి జలవిహారికి సమీపంలోని హనుమరాయి గెడ్డలో సరదగా స్నానానికి దిగి గిరిజనుడు గల్లంతైన సంఘటన బాధిత గిరిజనుడి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం పోతంగి పంచాయతీ ఆంత్రిగుడ గ్రామానికి చెందిన కొర్రా సాంబ్రు(42) అనే గిరిజనుడు స్థానిక మండల కేంద్రంలోని ఓ చికెన్ దుకాణంలో రోజు వారిగా కూలి పని చేస్తున్నారు. దుకాణంలో పని చేసిన ఆయన శుక్రవారం మధ్యాహ్నం స్వగ్రామానికి బయలు దేరారు. మార్గ మధ్యలోని చాపరాయి గెడ్డకు ఆనుకుని హనుమరాయిలో స్నానానికి దిగారని జలవిహారిలో పని చేస్తున్న సిబ్బంది గమనించారు. ఈలోపు వారించేలోపు ఆయన హఠత్తుగా జారీపడి గెడ్డలో మునిగి గల్లంత్తయ్యారని తెలిపారు జలవిహారి సిబ్బందితోపాటు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక ఈతగాళ్లతోపాటు, ఎన్డీఆర్ఎఫ్ బృందం గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశారు. సంఘటన స్థలంలో బాధిత గిరిజనుడి కుటుంబీకులు మృతదేహాన్ని చూసి బోరుమన్నారు. బాధిత గిరిజనుడికి ఇద్దరు కుమార్తెలు కాగా, కుమారుడు, వికలాంగురాలైన భార్య ఉన్నారు. మృతదేహాన్ని అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సురేష్ తెలిపారు.

తీగల పంచాయతీలో కుల, ఆదాయ ధ్రువీకరణ

పత్రాల జారీ నిలిచిపోవడంతో ప్రజల ఇబ్బందులు

సమస్యను పరిష్కరించాలంటూ తాసిల్దార్ కి వినతి పత్రం అందిస్తున్న

సామాజిక కార్యకర్త కిల్లో కామరాజు

హుకుంపేట మే 22 మనసులు మాట :హుకుంపేట మండలం తీగల పంచాయతీ పరిధిలోని 24 గ్రామాలకు సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఆన్‌లైన్‌లో జారీ కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లు ఆధార్ నంబర్ ద్వారా పరిశీలించగా ప్రతి ఒక్కరి వివరాల్లో "రేవోకే చేయాలి" అని సిస్టంలో చూపిస్తున్నట్లు వెల్లడించారు.ఈ సాంకేతిక సమస్య కారణంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులకు విద్యా ప్రవేశాలు, స్కాలర్‌షిప్‌లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ఇతర అవసరాల కోసం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అత్యవసరంగా అవసరమవుతున్నాయి.తీగల పంచాయతీ పరిధిలోని 24 గ్రామాలకు చెందిన సుమారు 500కు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారం కోసం ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ నేపథ్యంలో హుకుంపేట మండల తహసీల్దార్ తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించాలని ఆదివాసి సామాజిక కార్యకర్త కిల్లో కామరాజు డిమాండ్ చేశారు. ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు

అజాగ్రత్తగా స్కూటీ ఢీకొని బాలుడు గాయపడిన ఘటన

వాహనదారుడు పరారీ - కేసు నమోదు చేసిన హుకుంపేట పోలీసులు

హుకుంపేట మే 22 మనసులు మాట: హుకుంపేట మండలంలో పాడేరు--పెదబయలు ప్రధాన రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండేళ్ల బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో ఏపీ 64 85 నంబర్ గల స్కూటీని ఓ వ్యక్తి వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ మఠం పంచాయతీ దురువీధి గ్రామానికి చెందిన పాంగి ప్రవీణ్ (2), తండ్రి చిన్ని అనే బాలుడిని ఢీకొట్టాడు.ప్రమాదం జరిగిన వెంటనే స్కూటీ కొంతదూరం వెళ్లిన తరువాత వాహనదారుడు వాహనం ఆపి అక్కడి నుంచి పరారైనట్లు స్థానికులు తెలిపారు. అక్కడే ఉన్న పాంగి గణేష్ కుటుంబ సభ్యుల సహాయంతో గాయపడిన బాలుడిని వెంటనే ఆటోలో పాడేరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న హుకుంపేట పోలీసులు ఆసుపత్రికి చేరుకుని బాలుడి తల్లిదండ్రులతో మాట్లాడి కేసు నమోదు చేశారు. బాలుడి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కేజీహెచ్ విశాఖపట్నంకు తరలించినట్లు తెలిపారు.అనంతరం హుకుంపేట సీఐ ఎస్. విజయ్ కుమార్, ఎస్సై కె. దుర్గాప్రసాద్, పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. స్థానికుల ద్వారా ప్రమాదం జరిగిన తీరును తెలుసుకుని కేసు దర్యాప్తు చేపట్టారు.ఈ సందర్భంగా దురువీధి గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ రైటర్ సత్యనారాయణ, కానిస్టేబుల్ బాలకృష్ణతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బొబ్బిలి పట్టణంలో పొదుపు సంఘాలలో మోసపోతున్న

మహిళలు సోధ్యం చూస్తున్న మెప్మా అధికారులు

బొబ్బిలి, మే 22,(మనసు లో మాట): బొబ్బిలి బండారు వీధి శ్రీరామా పొదుపు సంఘం లో 6 నెలలుగా 3 లక్షల రూపాయలు పొదుపు సంఘం ప్రెసిడెంట్ కట్టకపోతే మెప్మా అధికారులు ఎవరూ కూడా పట్టించుకోలేదు. ప్రతినెల పొదుపు సంఘం సమావేశం పెట్టి ఆ నెలలో పొదుపులు లోన్లు జమలు జరిగాయా లేదో చూడాల్సిన బాధ్యత మెప్మా అధికారులుది అని సిపిఎం పార్టీ బొబ్బిలి పట్టణ కార్యదర్శి పి. శంకర్రావు అన్నారు. పొదుపు సంఘాల్లో జరుగుతున్న తప్పులను మెప్మా అధికారులు పట్టించుకోవడం లేదు.. లోన్లు చేసిన సందర్భంలో లక్ష రూపాయలకు 1000 రూపాయలు కమిషన్ తీసుకోవడమే వేరి బాధ్యత తర్వాత ఆ మహిళలు కడుతున్న డబ్బులకు ప్రతి నెల సమావేశం పెట్టి పొదుపులు లోన్లు సక్రమంగా కడుతున్నది లేనిది సమావేశం పెట్టి వివరణ ఇవ్వాల్సిన బాధ్యత మెప్మా అధికారులుది అవేవీ పట్టించుకోవడం లేదు దీని వలన బొబ్బిలి పట్టణంలో చాలా పొదుపు సంఘాలులో తప్పులు జరుగుతున్నాయి మహిళా మార్ట్ పేరుతో లక్షల రూపాయలు పేద మహిళల నుండి డబ్బులు వసూలు చేశారు దానికి అతిగతి లేదు. పొదుపు సంఘాల్లో జరుగుతున్న అక్రమాలు అవినీతి హరికట్టాలని ప్రతినెల సమావేశాల్లో పొదుపు సంఘాల సభ్యులకు పొదుపు డబ్బులు జమ లోన్లు జమ జరుగుతున్నది లేనిది ఆ పొదుపు సంఘం సమావేశంలో తెలియజేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే చదువురాని మహిళలు తెలియని మహిళలు మోసపోతున్నారని అన్నారు. కమిషన్లు వసూలు చేసిన మెప్మా అధికారులు పొదుపు సంఘాలు నడపడంలో కూడా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బొబ్బిలి పట్టణంలో పొదుపు సంఘాల అందరిని ఐక్యం చేసి మీ యొక్క తప్పులపై ఆందోళన చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరవ అప్పారావు సత్య పొదుపు సంఘం మహిళలు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల నియంత్రణతోనే అధిక లాభాలు

మండల వ్యవసాయ అధికారి పి. శివరామప్రసాద్

కొయ్యూరు, మే 22 (మనసులో మాట): రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయ సాగు పద్ధతుల వైపు మొగ్గు చూపినప్పుడే వ్యవసాయంలో అధిక లాభాలు గడించవచ్చని కొయ్యూరు మండల వ్యవసాయ అధికారి పి. శివరామప్రసాద్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, కొయ్యూరు మండలం, నల్లగొండ గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు 'రసాయన ఎరువుల వాడకం నియంత్రణ' అనే అంశంపై శుక్రవారం ఒక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. రాబోయే వానాకాలం సీజన్‌లో రైతులు రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువులు, సేంద్రియ ఎరువులను ఉపయోగించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గి, నాణ్యమైన దిగుబడితో పాటు భూసారం కూడా మెరుగవుతుందని ఆయన వివరించారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందే రాయితీ (సబ్సిడీ) విత్తనాలు, ఆధునిక వ్యవసాయ పరికరాల వివరాలను రైతులకు కూలంకషంగా తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ అప్పారావు, యం.పి.ఈ.ఓ సత్తిబాబు, 'ఆత్మ' ఏ.టి.యం మహేశ్వరి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

కేజీహెచ్, విమ్స్ ఆసుపత్రుల పనితీరుపై ప్రభుత్వం దృష్టి సారించాలి

ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి

విశాఖపట్నం, మనసులోమాట, మే 22: ఉత్తరాంధ్ర ప్రజలకు అపారమైన వైద్య సేవలు అందిస్తున్న కేజీహెచ్(కింగ్ జార్జ్ ఆసుపత్రి), విమ్స్ (విశాఖ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్స్) ఆసుపత్రుల పనితీరుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించవలసిన అవసరం ఉందని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. శుక్రవారం ఎమ్ వి పి ఉ శోదయ జంక్షన్, లోక్ సత్తా కార్యాలయంలో జరిగిన జిల్లా నియోజక వర్గాల అధ్యక్షుల సమావేశం లో అయన మాట్లాడుతూ కేజీహెచ్, విమ్స్ లో ఊహించని స్థాయిలో విపరీతమైన రోగుల తాకిడి పెరిగి ఒక్కోసారి ఇన్ పేసెంట్ కేర్ షీట్ కౌంటర్ లైన్ ఓపి కౌంటర్ బయటకి వచ్చేస్తున్న పరిస్థితి ఉందని, వైద్యం కోసం వచ్చిన వారు, వారి సహాయం కోసం వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. డాక్టర్లు, సిబ్బంది, మౌలిక సదుపాయాలు లేక రోగులు అవస్థలు పడుతున్నారని, పేదలకు సక్రమంగా వైద్యం అందని పరిస్థితితో పేద ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అపారమైన అనుభవం ఉన్న డాక్టర్లు ఏమి చెయ్యలేని స్థితిలో ఉన్నారని తెలిపారు. త్వరలో లోక్ సత్తా ప్రత్యేక బృందం బృందం కేజీహె చ్, విమ్స్ ఆసుపత్రులు సందర్శించి రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి నివేదిక అందించే ప్రయత్నం చేస్తుందని ఎమ్మెల్యేలు, ఎంపీ, మంత్రులతో పాటుగా రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదిక అందచేస్తామని వెల్లడించారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ రాజకీయాలకి ఇచ్చే సమయం పేద ప్రజల ఆరోగ్యం, భద్ర కోసం ఇచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వేసవిలో కేజీహెచ్ లో ఫ్యాన్లు పనిచేయ్యక ఏసీలు లేక రోగులు అల్లాడిపోతున్నారని భీశెట్టి బాబ్జి అన్నారు. సమావేశంలో హ్యాపీ లైఫ్ సంస్థ అధ్యక్షులు ఏ. జ్ఞానేశ్వర్రావు, డొంకాడ వెంకటేశ్వర్రావు, రెడ్డి మురళీదర్, ఐ గోపాల రావు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సంక్షేమంతో పాటు, హోంగార్డ్స్ కు ఆరోగ్య భీమా..

తీసుకువచ్చిన సీపీకి అభినందనలు..- రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత

విశాఖపట్నం, మనసులోమాట, మే 22: పోలీసు సంక్షేమంతో పాటు, హోంగార్డ్స్ శ్రేయస్సు కోసం ఆరోగ్య భీమా తీసుకువచ్చిన సీపీకి
రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అభినందనలు తెలిపారు.
శుక్రవారం పోలీస్ కమిషనరేట్ లో ఏర్పాటుచేసిన హోంగార్డ్స్ ఆరోగ్య భీమా పథకాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన హోంమంత్రి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె హోంగార్డ్స్ కుటుంబాలకు ఆరోగ్య బీమా బాండ్లను అందజేశారు. అలాగే పోలీస్ కమిషనరేట్ లో రెండు పోలీస్ వాహనాలను ప్రారంభించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ పోలీసులు 24 గంటలు విధులలో ఉంటారని,
అందుచేతనే పోలీస్ విభాగంలో అధికారి నుంచి క్రింది స్థాయి సిబ్బంది వరకు భరోసా కల్పిస్తున్నామన్నారు. 975 మంది హోమ్ గర్డ్స్ కి హెల్త్ ఇన్సూరెన్స్ అందించారని, అలాగే కుటుంబాలకు 33 లక్షలు కవరేజ్ ఉంటుందని తెలిపారు. హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా అన్ని కార్పొరేటర్ ఆసుపత్రులలో హోమ్ గర్డ్స్ వైద్యం పొందవచ్చన్నారు.
ఆరోగ్య భీమా హోంగార్డ్స్ కుటుంబాలలో ధైర్యం నింపుతుందని తెలిపారు. పాస్టర్ అభినయ్ దర్శన్ వ్యవహారంలోని రాజకీయ కోణంపై విచారణ

జరుగుతుందన్నారు.
కుట్రకోణం లేకపోతే కడప నుంచి ఎందుకు అల్లూరి జిల్లాకు రావాల్సిన అవసరం ఏముందని సందేహం వెలబుచ్చారు. అభినయ్ దర్శన్ అమాయకపు గిరిజనులను నమ్మించి పాస్టర్ అవతారం ఎత్తారని విమర్శించారు. అభినయ దర్శన్ పై దాడి జరగకపోయిన జరిగిందని నమ్మించాడన్నారు. అభినయ్ దర్శన్ వ్యవహారంలో ఎవరు ఉన్నారనేది త్వరలో బయటపడుతుందని తెలిపారు. ఇప్పటికే అభినయ దర్శన పై క్రిమినల్ కేసులు ఉన్నాయని స్పష్టం చేశారు. వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చేశారని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చే చేసే కోణం ఉందనే నేపథ్యంలో విచారణ చేస్తున్నామన్నారు. ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, అభినయ దర్శన్ ను కస్టడీకి తీసుకొని విచారణ చేస్తామని తెలిపారు. సిపి సీపీ శంఖ బ్రతబాగ్చి మాట్లాడుతూ దేశంలో మొదటిసారిగా విశాఖ పోలీస్ కమిషనరేట్ లో హోంగార్డులకు ఆరోగ్య భీమా అందించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు, హోంగార్డులు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువగా ప్రభుత్వం

- సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఎస్. సేధు మాధవన్

రాజాం/ విజయనగరం, మే 22 (మనసులో మాట) : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ప్రజలనుంచి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని రాజాం నియోజకవర్గంలోని కంచరాం గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్, స్థానిక శాసనసభ్యులు కోండ్రు మురళీమోహన్ పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించిన సుమారు 30 ఫిర్యాదులు ఈ కార్యక్రమంలో అందాయి. ప్రధానంగా సంక్షేమ పథకాల అమలు, ఇతర స్థానిక అంశాలపై ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రజా సమస్యలను గ్రామ స్థాయిలోనే గుర్తించి వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన "వన్ విలేజ్ -- వన్ మంత్ -- ఫోర్ విజిట్స్" కార్యక్రమం గురించి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. అధికారులు ప్రతి గ్రామాన్ని నెలలో నాలుగు సార్లు సందర్శించి, ప్రజల సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు కంచరాం గ్రామంలో మొదటి వారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' ద్వారా వినతుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అందిన ప్రతి ఫిర్యాదును వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. తదుపరి వారం రోజుల్లో ఈ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. స్థానిక శాసనసభ్యులు కొండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ.. ఇది ముఖ్యమంత్రి ప్రతిపాదించిన ఒక వినూత్న కార్యక్రమమని, దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొబైల్ వినియోగం పెరిగిన తర్వాత ప్రతి చిన్న సమస్యకు ప్రజలు నేరుగా ముఖ్యమంత్రికి లేదా కలెక్టర్‌కు ఫోన్ చేసి చెప్తున్నారని, అలాంటి వారందరూ ఈ వేదికను ఉపయోగించుకుంటే సమస్యలు మరింత వేగంగా పరిష్కారమవుతాయని అన్నారు. కంచరాం గ్రామానికి

సంబంధించి రహదారులు, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్ (=ఔ) పనులకు సంబంధించిన దాదాపు 90 శాతం సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని, ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే త్వరలోనే గ్రామంలోని ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్లు సమకూరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఆర్డీవో సుధారాణి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రామవరంలో జనగణన సర్వేను పరిశీలించిన సూపర్వైజర్ నాని బాబు

గంట్యాడ, మే 22 (మనసులో మాట): గంట్యాడ మండలం రామవరం గ్రామంలో జనగణన ఇండ్ల జాబితా సర్వేను శుక్రవారం జనగణన సూపర్వైజర్ ఆర్డబ్ల్యూఎస్ జేఈ నాని బాబు పరిశీలించారు. ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఇండ్ల వద్దకు వెళ్లి జనగణన సర్వేలో భాగంగా ఇంటి యజమానుల వివరాలతో పాటు ఇతర వివరాలను సేకరించి యాప్ లో అప్లోడ్ చేస్తున్న తీరును జనగణన సూపర్వైజర్ నాని బాబు పరిశీలించి వారికి పలు సూచనలు ఇచ్చారు. జనగణన ఇండ్ల జాబితా సర్వే ఎంతో కీలకమని, ఎన్యుమరేటర్లు పక్కాగా సర్వే నిర్వహించాలని సూచించారు. గ్రామంలోని ప్రతి ఇల్లు జనగణన సర్వే జాబితాలోకి రావాలని ఈ సందర్భంగా జనగణన సూపర్వైజర్ నాని బాబు సూచించారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్ లు దిలీప్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

ధ్యానం వలన ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుంది

నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు -మూడు రోజులపాటు పోలీసులకు ఉచిత "హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్" శిక్షణ

నర్సీపట్నం రూరల్, మే 2, (మనసులో మాట) : ప్రతిరోజూ క్రమం తప్పకుండా యోగ, ధ్యానం చేయడం వలన మానసిక ఒత్తిడి తగ్గి, ప్రశాంతత లభిస్తుందని నర్సీపట్నం డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక కృష్ణా ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో నర్సీపట్నం పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులకు, సిబ్బందికి డి.ఎస్.పి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఉచిత హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు లక్ష్మయ్య ధ్యానం, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణపై ప్రత్యేకంగా అభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని, ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు ధ్యాన శిక్షణ ఉంటుందని తెలిపారు. ధ్యానం ఏకాగ్రతను పెంచి, భావోద్వేగాలను నియంత్రించడమే కాక రోగ నిరోధక శక్తిని పెంచుతుందని అన్నారు. మన ఆలోచనలపై స్పష్టతనిచ్చి ఆత్మవిశ్వాసాన్ని ధ్యానం పెంచుతుందన్నారు. ధ్యానం వలన మానసిక నియంత్రణ పెరిగి, చెడు వ్యసనాలను దూరం చేసుకోవడానికి వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం పట్టణ సిఐ షేక్ గఫూర్, రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ, సబ్ డివిజన్ లోని ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గౌతమ బుద్ధుని విగ్రహావిష్కరణ

నర్సీపట్నం రూరల్, మే 22, (మనసులో మాట) : నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పంచాయతీ మాజీ వార్డు మెంబర్ కీర్తిశేషులు లాలం సూరిబాబు (జైల్ సింగ్) జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన గౌతమ బుద్ధుని విగ్రహాన్ని గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఒకటి, రెండు వార్డుల ఇన్‌ఛార్జి మరియు పట్టణ టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ తన కుటుంబ సభ్యుల సహకారంతో ఈ విగ్రహాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పట్టణ టీడీపీ అధ్యక్షుడు చింతకాయల రాజేష్, డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వివిధ రకాల సమస్యలతో వచ్చే ప్రజలకు మానసిక ప్రశాంతతను చేకూర్చాలనే సదుద్దేశంతోనే ఈ గౌతమ

బుద్ధుని విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు లాలం మురళీకృష్ణ తెలిపారు. స్టేషన్ ఆవరణలో విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన డీఎస్పీ, సీఐలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే 2013లో చింతకాయల రాజేష్ ప్రోత్సాహంతో, అయ్యన్నపాత్రుడి కుటుంబం వెంట నడుస్తూ తాను రాజకీయ ప్రవేశం చేశానని ఆయన గతాన్ని గుర్తుచేసుకున్నారు. అనంతరం చింతకాయల రాజేష్ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ ఆవరణను ఒక అందమైన పార్కులా తీర్చిదిద్దిన డీఎస్పీ, సీఐ, ఎస్ఐ లకు ధన్యవాదాలు తెలిపారు. లాలం మురళీకృష్ణను ఆదర్శంగా తీసుకొని మరింత మంది దాతలు ముందుకు వచ్చి స్టేషన్ గ్రౌండ్స్ అభివృద్ధికి సహకరించాలని రాజేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ షేక్ గఫూర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, రావణా పల్లి నీటి సంఘం ప్రెసిడెంట్ రాజేశ్వరరావు, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, మాజీ కౌన్సిలర్లు డబ్బిరు శ్రీకాంత్, రాజుల నాయుడు, టిడిపి నాయకులు, ఒకటి రెండు వార్డుల కార్యకర్తలు, యూత్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి
రూ.30 వేల ఆర్థిక సాయం చేసిన దొరబాబు

నర్సీపట్నం రూరల్, మే 22, (మనసులో మాట) : రోడ్డు ప్రమాదంలో కుమారుడిని కోల్పోయి, కుటుంబ పెద్ద గాయపడి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న జనసేన పార్టీ కార్యకర్త కుటుంబానికి నర్సీపట్నం నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకులు అప్పన ఎన్ ఎస్ జి దొరబాబు రూ. 30 వేల ఆర్థిక సాయం అందించారు. నాతవరం మండలం ఏపీ పురం గ్రామ పంచాయితీలో గల కొత్త నాయుడుపాలెంలో జనసేన సభ్యత్వం కలిగిన నక్క అప్పలస్వామి రోడ్డు యాక్సిడెంట్ లో తన కుమారుడిని కోల్పోవడమే కాక, అదే ప్రమాదంలో ఆయన కూడా గాయపడి సుమారు 10 నెలల పాటు పనిచేసుకోలేని పరిస్థితుల్లో ఉండడంవల్ల ఆర్థికంగా చిదిగిపోయి చాలా ఇబ్బంది పడుతున్నాడని స్థానిక జనసేన నాయకుడు రెడ్డి అప్పలనాయుడు సామాజికవేత్త అర్లంకి రాజబాబు ద్వారా తెలుసుకొని వారికి భరోసాగా కొత్త నాయుడుపాలెం గ్రామంలో బాధిత కుటుంబాన్ని సందర్శించి, దొరబాబు రూ 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా అప్పలనాయుడు, రాజు బాబులు సమకూర్చిన కొత్తనాయుడుపాలెం, గుర్రంపేట గ్రామాల్లో స్థానికులకు దుప్పట్ల దొరబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్త నాయుడుపాలెం గ్రామంలో తీవ్రమైన త్రాగునీటి సమస్య ఉంది అని శుద్ధ నీరు వస్తుందని, దీనివల్ల గ్రామంలో ప్రజలకు మోకాలు నొప్పి అధికంగా ఉ

ంటుందని దొరబాబుకు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ, ఈ సమస్యని ఎంపీడీవో కు మరియు స్థానిక శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేటట్టు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల యూత్ అధ్యక్షులు బైన మురళి, లంక సతీష్, ఈరుడి బద్రి, పోతల గణేష్, మారిశెట్టి రాజా స్థానిక జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం వాసికి ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గంలో స్థానం

నర్సీపట్నం రూరల్, మే 22, (మనసులో మాట) ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అనకాపల్లి జిల్లా నుంచి 2026-2028 కాలానికి రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యుడిగా నర్సీపట్నానికి చెందిన పద్మనాభుని బాల కన్నయ్యశెట్టిని నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు యలమర్తి నర్సింగరావు అధికారికంగా ప్రకటించారు.

సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న బాల కన్నయ్యశెట్టికి రాష్ట్ర స్థాయి బాధ్యతలు రావడం పట్ల జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్య సంఘ నాయకులు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. నర్సీపట్నం ప్రాంతానికి చెందిన వ్యక్తికి రాష్ట్ర కార్యవర్గంలో ప్రాధాన్యత కల్పించడం గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా యలమర్తి నర్సింగరావు మాట్లాడుతూ, ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి, యువత ప్రోత్సాహం, సేవా కార్యక్రమాల విస్తరణలో బాల కన్నయ్యశెట్టి కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో సమాజ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన సమర్థంగా పనిచేస్తారని తెలిపారు.

నూతన బాధ్యతలు స్వీకరించిన బాల కన్నయ్యశెట్టి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గంలో అవకాశం కల్పించిన మహాసభ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజ అభ్యున్నతి కోసం మరింత కృషి చేస్తానని చెప్పారు.

ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, వ్యాపార వేత్తలు, సామాజిక కార్యకర్తలు బాల కన్నయ్యశెట్టికి శుభాకాంక్షలు తెలిపారు.

వీధిలలో ఉన్న పబ్లిక్ టాయిలెట్ల మరమ్మతులు

తిరిగి వినియోగంలోకి తీసుకురావాలి కమిషనర్ ఎల్. రామలక్ష్మి

బొబ్బిలి, మే 22,(మనసు లో మాట):కమిషనర్ ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో శుక్రవారం కోరాడ వీధి, నాగశపు వీధి మరియు యాత వీధి ఏరియాలలో పర్యటించారు. కోరడ వీధి స్మశాన వాటిక వద్ద ఉన్న పబ్లిక్ టాయిలెట్ ను పరిశీలించి దానికి అవసరమగు మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. నాగాశపు వీధి వద్ద శిథిలావస్థలో ఉన్న మహిళల టాయిలెట్ ను పరిశీలించి పునర్నిర్మాణం చేయుటకు అంచనాలు తయారు చేయించాలని ఆదేశించారు. యాత వీధిలో ఉన్న పబ్లిక్ టాయిలెట్ ను మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ గారికి ఆదేశించారు. తదుపరి యాత వీధిలో

కాలువలలో డీసిల్టేషన్ చేయించాలని సంబంధిత వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ వారికి ఆదేశించారు. కొత్త ఎరుకల వీధిలో గల కమ్యూనిటీ టాయిలెట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తలు వేయకుండా చూడాలని ఆదేశించారు.

యువతను మత్తు పదార్థాలకు
దూరంగా ఉంచి, క్రీడలను ప్రోత్సహించాలి

విశాఖపట్నం, మనసులోమాట, మే 22: "శంఖబ్రత సంకల్పం" కార్యక్రమం కొనసాగింపుగా మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "డ్రగ్స్ వద్దు -- ఆటలే ముద్దు" అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ముఖ్య అతిథిగా హాజరై యువతకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, విద్యార్థులు, యువత సానుకూల దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా 450 మంది క్రీడాకారులకు క్రికెట్ కిట్లు, 102 మంది వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు, 30 మంది యువతులకు రింగులు, 250 మంది పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుమారు 1000 మంది క్రీడాకారులు, మహిళలు పాల్గొన్నారు. సమావేశంలో పోలీసు అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు, యువజన ప్రతినిధులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమ్మె హక్కు కార్మికుల ప్రాథమిక హక్కు
స్పష్టం చేసిన ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ న్యాయస్థానం

విశాఖపట్నం, మనసులోమాట, మే 22: అంతర్జాతీయ కార్మిక హక్కులను పరిరక్షిస్తూ "సమ్మె హక్కు కార్మికుల ప్రాథమిక హక్కు" అని ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ న్యాయస్థానం (ఐ సి జే), అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ ఎల్ ఓ) స్పష్టం చేసిందని రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు మెరపురెడ్డి కొండబాబు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కంచరపాలెంలోని యూనియన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 158 దేశాలు ఆమోదించిన ఐ ఎల్ ఓ కన్వెన్షన్ 87 ప్రకారం భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కార్మికుల సమ్మె హక్కును పూర్తిగా గుర్తించి, ప్రజాస్వామ్య హక్కుగా ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల హక్కులను అణచివేయడం కాకుండా రక్షించడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. ట్రేడ్ యూనియన్ హక్కులు, సమ్మె హక్కులు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక భాగమని అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు మరోసారి స్పష్టం చేసినట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించు కోవాలన్నారు. అలాగే ట్రేడ్ యూనియన్ హక్కులను బలోపేతం చేసి, సమ్మె హక్కుకు చట్టబద్ధ రక్షణ కల్పించాలని కోరారు. అదే విధంగా ఐ ఎల్ ఓ ప్రమాణాలకు అనుగుణంగా కార్మిక చట్టాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలి

మువ్వల బొబ్బిలి, మే 22,(మనసు లో మాట): బొబ్బిలి పట్టణంలో ప్రభుత్వ ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీలు రాకపోవడానికి ప్రధాన కారణం మొదటిది స్థానిక నాయకుల నిర్లక్ష్యం వల్ల రెండవది ఎయిడెడ్ మరియు ప్రైవేటు విద్యాసంస్థలు అనేకం ఉండడంవల్ల ఈ ప్రైవేటు విద్యాసంస్థలు వ్యాపారాలు ఎక్కడ దెబ్బతింటాయో అని ఇప్పటివరకు ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలు రాకుండా స్థానిక నాయకులు అడ్డుపడుతున్నారని బొబ్బిలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి మువ్వల శ్రీనివాసరావు శుక్రవారం ఆరోపించారు. పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుకోవాలన్న గత్యంతరం లేక అప్పులు చేసి ప్రైవేటువిద్యా సంస్థలలో చదువుకోవలసి వస్తుందని అన్నారు. 1962 లో ఏర్పాటు చేసిన ఎయిడెడ్ రాజా కాలేజీలోనే చదువుకుంటున్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయమని పలుమార్లు ప్రభుత్వాన్ని విన్నవించుకున్న ఇప్పటివరకు ఏర్పాటు చేసే దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మువ్వల అన్నారు. బొబ్బిలి నియోజకవర్గం చుట్టుపక్కల ఉన్న గ్రామాల పిల్లలు ఎక్కడికో దూర ప్రాంతాలకు పోయి చదువుకోవాల్సిన పరిస్థితిని మార్చాలని.ఇప్పటికైనా స్థానిక నాయకులు ఈ ప్రధానమైన సమస్యపై దృష్టి సారించి ప్రభుత్వ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

పారాది పాత బ్రిడ్జిపై భారీ వాహనాల రాక.. ప్రజలు ఆందోళన

బొబ్బిలి, మే 22,(మనసులో మాట):పారాది పాత బ్రిడ్జిపైకి భారీ వాహనాలు రాకుండా పోలీసులు, ఆర్‌డబి అధికారులు సిమెంట్ దిమ్మలు ఏర్పాటు చేశారు. అయితే కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో వాటిని పక్కకు జరుపుతున్నారు. దీంతో భారీ వాహనాలు యధావిధిగా పాత బ్రిడ్జి మీదుగానే వెళ్తున్నాయి. పోలీసులు, ఆర్‌డబి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది. దీనివల్ల స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. భారీ వాహనాల బరువుకు పాత బ్రిడ్జి డ్యామేజ్ అయితే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పోలీసు శాఖ, ఆర్‌డబి అధికారులు స్పందించి పారది పాత బ్రిడ్జిపైకి భారీ వాహనాలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, సిమెంట్ దిమ్మల వద్ద పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కొండగొకిరి అంగన్‌వాడీ కేంద్రంలో
ఘనంగా 'కిశోరి వికాసం' శిక్షణా కార్యక్రమం

కొయ్యూరు, మే 22 (మనసులో మాట): కొయ్యూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని నడింపాలెం సెక్టార్, కొండగొకిరి అంగన్‌వాడీ కేంద్రంలో వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా "కిశోరి వికాసం 2026" కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో గ్రామం, పాఠశాల, సమాజంలో ప్రస్తుత రోజుల్లో బాలబాలికలు ఎదుర్కొంటున్న సామూహిక అవసరాలు, వారి సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు, వారి హక్కుల రక్షణకు సమాజం తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు వివరించారు. అలాగే, నిరుపేద పిల్లల విద్యాభ్యాసానికి, ఇతర సామూహిక అవసరాలకు అవసరమైన ఆర్థిక వనరులను ఎలా సమకూర్చుకోవాలనే అంశంపై పలువురు కీలకమైన సలహాలు, సూచనలు చేశారు. ఈ విశేష శిక్షణా కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు విజయలక్ష్మి, సత్యవతి, కనక మహాలక్ష్మిలతో పాటు స్థానిక ఎంఎస్‌కే, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

నిషేధిత జాబితా నుండి గ్రామకంఠాలను తొలగించాలి

నక్కపల్లి, మే 22 (మనసులో మాట) నిషేధిత జాబితా నుండి గ్రామ కంఠాలను తొలగించాలని కోరుతూ నక్కపల్లి, ఉపమాకకు చెందిన గ్రామస్థులు వైస్ ఎంపీపీ వీసం నానాజీ ఆధ్వర్యంలో జిల్లా రిజిస్ట్రారునకు వినతి పత్రం అందజేసారు. స్థానిక సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో జిల్లా రిజిస్ట్రారు కె. మన్మధరావు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మండల కేంద్రం నక్కపల్లి పంచాయతీ పరిదిలో గల సర్వేనెంబరు 237/2 గ్రామకంఠంలో ఏళ్ల తరబడి నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. కాని ఉపమాక వెళ్లే రహదారిలో ఉపమాక వెంకటేశ్వర స్వామికి చెందిన ఒక ఎకరం భూమి కూడా ఇదే సర్వే నెంబర్లో ఉంది. దీనిపై ఎటువంటి రిజిస్ట్రేషన్లు జరపరాదని దేవాదాయశాఖ విశాఖపట్నం అసిస్టెంట్ కమీషనర్ జిల్లా రిజిస్ట్రార్‌కు, రెవిన్యూ అధికారులకు తాఖీదులు పంపించారని అప్పటి నుండి గ్రామకంఠంనకు చెందిన నివాస స్థలాలు, ఇళ్లు రిజిస్ట్రేషన్లు నిలుపుదల చేసినట్లు విజ్ఞాపన పత్రంలో ఆరోపించారు. అలాగే ఉపమాక సర్వే నెంబరు 112లో సుమారు 27ఎకరాల గ్రామకంఠంలో కూడా రిజిస్ట్రేషన్లు నిలుపుదల చేసారని పేర్కొన్నారు. గ్రామకంఠంలో ఉన్న ఇళ్లు, స్థలాలను నిషేధిత జాబితా నుండి తొలగించాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడేటి శంకర్, కేవీ సత్యనారాయణ, గొర్ల గోవిందరావు, బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

పేదల వైద్యుడు... రంగస్థలం నటుడు డాక్టర్ తిరుపతి సాహూ నంది అవార్డు గ్రహీత

పలాస మే 22 మనసులో మాట.
మండలంలోని కిల్లోయి గ్రామానికి చెందిన నల్ల వెంకట్రావు అలియాస్ డాక్టర్ తిరుపతి సాహు రోగుల సేవలోనే సామాజిక కళా రంగ సేవలోను ముందంజలో ఉంటూ ఒరిస్సా ఆంధ్ర సరిహద్దు గ్రామాల ప్రజల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. తన కుటుంబం కు చెందిన కుమారుడు సురేష్ కూడా వైద్యుడిగా పేదల సేవలోనూ, కుమార్తె సుజాత ఉపాధ్యాయురాలుగా సామాజిక సేవలోనూ ఉండడం విశేషం. డాక్టర్ తిరుపతి సాహు కిలోయి నుండి ఒరిస్సా ఆంధ్ర సరిహద్దు గ్రామము సుర్ల , మందస కు వెళ్లిన అతి తక్కువ ఫీజుకే పేదవారికి వైద్య సేవలుఅందించడం ప్రారంభించారు. పరిసర ప్రాంతాల్లో పక్షవాతం సరిచేసే వైద్యుడిగా పేరుపొందిన ఆయన తల్లిదండ్రులు సుభద్ర, డొంబురు పేరున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయినప్పటికీ స్వయం శక్తితో ఎదిగారు. డాక్టర్ సాహు బహుముఖ ప్రజ్ఞాశీలి. 500

పైగా గీతాలు జగన్నాథ స్వామి పై రచించారు. .700 పైగా తెలుగు ఒరియా నాటకాల్లో పాత్రలు పోషించారు ,వీటిలో సాంఘిక, పౌరాణిక కాల్పానిక నాటకాలు ఉన్నాయి .ఎంతో సృజనాత్మకతతో సామాజిక రుగ్మతలే నేపద్యంగా దురాచారాలను ఎత్తిచూపుతూ అనేక కథ అంశాలు రచించడంలో ఆయన దిట్ట .రాజమండ్రి, విశాఖపట్నం, భువనేశ్వర్, బరంపురం, పూరి ,కటక్ లలోని రంగస్థలంలో అనేక నాటకాల ప్రదర్శించారు. బాలనటుడుగా " అనే నాటకం ద్వారా సాగిన జీవితంలో సుమారు 200 అవార్డులు, రివార్డులు పొందారు. దుర్దశ అనే ఆయన నాటకం నంది అవార్డు పొందింది. రామాయణంలో రావణాసురుని పాత్ర ఎంతో పేరు పొందింది. నాట్య ఆచార్య ,గౌరవ సీమాంత ,నటరాజు లాంటి ఎన్నో బిరుదులు పొందారు . లినిరంతర సేవకులు తిరుపతి సాహు మనసు వెన్నపూస లాంటిది .సేవా కార్యక్రమాల్లో ఎంతో ముందుంటారు .తన బంధువు బ్రహ్మానంద సహకారంతో సుమారు 80 మంది మహిళలకు వివాహ వివాహాలు జరిపించారు 21 పైగా విద్యార్థులకు ఫార్మసీ చదివించగా 30 మంది విద్యార్థులకు బీఈడీకి తోడ్పడ్డారు .శివరాత్రి ఉత్సవాలు నిర్వహించడశీ, దేవాలయాలకు ఆశ్రమాలకు కళా సంస్థలకు పాఠశాలల కు నిరంతరం తన ఆర్థిక, వస్తు సహాయాన్నీ చేస్తుంటారు .డాక్టర్ సాహూ అంటే కిల్లోయి గొప్పిలి, మందసా ఇచ్చాపురం, గోలంతర బరంపురం ,తదితర ప్రాంతాల్లో ప్రజలు ఆయన పట్ల ఎంతో ఆప్యాయతను కనబరుస్తారు.

అభివృద్ధిపై సమీక్షా సమావేశం

గాజువాక (మనసులోమాట)మే 22
గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజవర్గం ఇన్చార్జి రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షన నియోజవర్గం అనుబంధ కమిటీ ప్రెసిడెంట్ ప్రధానకార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఈ సందర్భంగా ప్రసాదు శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖపట్నం అంతర్జాతీయ స్థాయి గుర్తింపు ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది. ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశాఖపట్నం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ద్వారా వివిధ ప్రాజెక్టుల కింద 15001 రూపాయలు కేటాయించారు అన్నారు అందులో భాగంగా 24 లి7 ప్రజలకు మంచినీటిని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ 750 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభిస్తున్న అన్నారు జాతీయ నిధులు వరదల విశాఖకు వస్తున్నాయని అన్నారు. ఉత్తరాంధ్ర దినదిన అభివృద్ధి వైపు దూసుకుపోతుందని అన్నారు గత వైసిపి పాలకులు రాష్ట్రాన్ని సర్వ నాశనశీ చేశారు విధ్వంసం పాలనచేసి 30 సంవత్సరాలకు వెనక్కి నెట్టారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా విశాఖపట్నం దినదిన అభివృద్ధి చెందుతుంది, ఉత్తరాంధ్ర ప్రాంతానికి హైటెక్ హైటీ కంపెనీలు వస్తున్నాయి గూగుల్ డేటా సెంటర్ భోగాపర ఎయిర్పోర్ట్ నిర్మాణం పూర్తి ,అనకాపల్లి జిల్లాలో స్టీల్ ప్లాంట్, టిసిఎస్ కాగ్నిజెంట్ మరియు, 12 ఐటి కంపెనీలు ఉత్తరాంధ్ర ప్రాంతంలో వచ్చి ఉన్నాయి శంకుస్థాపన జరిగాయి, మరియు గాజువాక ప్రాంతం యారాడ కొండమీద 450 ఎకరాలు ఉంది ఇక్కడ ఐటీ కంపెనీ నిర్మాణం చేయడం గురించి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఐటీ దిగ్గజాలతో సమావేశం కూడా జరిపారని అన్నారు
గాజువాక నియోజవర్గం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిరే శివప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు చెరుకూరు నాగేశ్వరావు, బి, సి సెల్ ప్రధాన కార్యదర్శి, డి, వి, సత్యారావు ,గ్రీన్ ఫీల్డ్ డబ్యూటిషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు, తెలుగు యువత అధ్యక్షులు, గణపతి, మహిళ అధ్యక్షులు గొల్లవిల్లి భవాని , వాణిజ్య విభాగం అధ్యక్షులు మురళి, కోరుకొండ పద్మ , , మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రెహమాన్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు వంగలపూడి అప్పలరాజు, 75 వార్డు ప్రధాన కార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, శ్వేత, నియోజకవర్గం టిడిపి అనుబంధ కమిటీ అధ్యక్షులు గాజువాక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మహిళల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత

ఉపాధి హామీ కూలీలతో నెల్లిమర్ల ఎస్ ఐ గణేష్

నెల్లిమర్ల, మే 22 మనసులో మాట న్యూస్:
మహిళల రక్షణే ధ్యేయంగా, సమాజంలో మహిళలకు భరోసా కల్పించడమే పోలీసుల ప్రథమ కర్తవ్యమని నెల్లిమర్ల ఎస్ఐ బి. గణేష్ స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని కొండగుంపాం, గరికపేట గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనుల్లో ఉన్న శ్రామికులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు.
పిల్లల పట్ల అప్రమత్తత
తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలి. వారు ఏయే పనులు చేస్తున్నారో, ఎవరితో ఉంటున్నారో గమనిస్తూ ఉండాలని సూచించారు. ఒకవేళ పిల్లలు తప్పుడు మార్గంలో వెళుతున్నట్లు గుర్తిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. అలాంటి వారికి పోలీసుల ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇచ్చి, సరైన మార్గంలో పెడతామని హామీ ఇచ్చారు. ఆడపిల్లలకు ఎదురయ్యే ఈవ్ టీజింగ్ వంటి సమస్యలను తల్లిదండ్రులు ఏమాత్రం ఉపేక్షించకుండా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. సమాజంలో స్త్రీ, పురుషులు సమానమని, మహిళల రక్షణ కోసం చట్టం కఠినంగా ఉందని ఎస్ఐ గుర్తుచేశారు. మహిళలపై దాడులు లేదా హింసాత్మక ఘటనలు జరిగినప్పుడు మౌనంగా ఉండకూడదని, అభద్రతా భావానికి లోనుకావద్దని సూచించారు.
అన్నలా అండగా:
ఏదైనా ఇబ్బంది ఎదురైతే భయం వద్దు.. పోలీసులను సంప్రదించండి. పోలీసులు మీకు అన్నలా అండగా ఉండి, నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటారని భరోసా ఇచ్చారు.
ఎటువంటి ఆపదలో ఉన్నా తక్షణ సహాయం కోసం హెల్ప్ లైన్ నంబర్లు: వెంటనే 112 లేదా 181 నంబర్లకు ఫోన్ చేయవచ్చు. ప్రతి మహిళా తమ స్మార్ట్‌ఫోన్లలో 'శక్తి యాప్' డౌన్‌లోడ్ చేసుకోవాలని, అత్యవసర సమయంలో యాప్ ద్వారా బటన్ నొక్కితే వెంటనే పోలీసులకు సమాచారం అందుతుందని చెప్పారు.

19 కోట్ల రూపాయలతో శారదా నది పై
ఉన్న తుమ్మపాల ఎల్లయ్య గ్రోయిన్ లకు మరమ్మత్తులు

అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ

అనకాపల్లి ప్రతినిధి, మే 22 (మనసు లో మాట):
అనకాపల్లి శారదా నది పై ఉన్న తుమ్మపాల, ఎల్లయ్య గ్రోయిన్లు ను 1.19 కోట్ల రూపాయలతో మరమ్మత్తులు చేపట్టనున్నట్లు మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. శుక్రవారం తుమ్మపాల గ్రోయిన్ పనులను ఆదికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే రామకృష్ణ చొరవతో తుమ్మపాల స్మశాన వాటిక దగ్గర ఎల్లయ్య గ్రోయిన్ కు సుమారు కోటి 19 లక్షలు రూపాయల నిధులు మంజూరు అయ్యాయి . ఈ నిధులతో నీటి సంఘాల పర్యవేక్షణలో గ్రోయిన్లు మరమ్మత్తులు పనులు మొదలైన సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సంబంధిత అధికారి ఏఇ రూపా ని వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. వీలైనంత తొందరగా నాణ్యతతో కూడిన పనులు పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. అనంతరం మూలపేట లో ఉన్న శ్రీ గంగాలమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మపాల ఎంపిటిసి చదరం నాగేశ్వరావు, నీటి సంఘాల చైర్మన్లు,

రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పెంచిన కొడుకులే పరాయివాళ్లయ్యారా..?

వృద్ధ తల్లి కన్నీటి గాథ కలచివేత-భర్తను కోల్పోయా...ఇప్పుడు పిల్లల ఆదరణ కూడా దూరమైందంటూ వృద్ధురాలి ఆవేదన"

కొమరల్తాడలో మనసును తాకుతున్న ఘటన- రక్షణ కోసం అధికారులను ఆశ్రయించిన వృద్ధ తల్లి

పలాస మే 22 మనసులో మాట.
కన్న కొడుకులే కడుపుకోత..?'ఆస్తి తీసుకుని.. నన్ను ఒంటరిగా వదిలేశారు' అంటూ వృద్ధ తల్లి ఆవేదన కొమరల్తాడలో హృదయ విదారక ఘటన రక్షణ కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్న వృద్ధురాలు నవమాసాలు మోసి... కంటికిరెప్పలా పెంచిన పిల్లలే...
వృద్ధాప్యంలో తనను ఒంటరిగా వదిలేశారంటూ ఓ తల్లి కన్నీటి పర్యంతమవుతున్న ఘటన శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం కొమరల్తాడ గ్రామంలో వెలుగులోకి వచ్చింది. కుటుంబ, ఆస్తి వివాదాల నేపథ్యంలో దూగాన లచ్చమ్మ అనే వృద్ధురాలు ప్రస్తుతం తీవ్ర మనోవేదనతో రోజులు గడుపుతున్నారు.
లచ్చమ్మ తెలిపిన వివరాల ప్రకారం... తన ఇద్దరు కుమారులు గత కొంతకాలంగా తనను పట్టించుకోవడం లేదని ఆమె వాపోయారు. వృద్ధాప్యంలో ఆసరాగా నిలవాల్సిన వారు దూరంగా ఉండటమే కాకుండా... తాను మానసికంగా తీవ్ర ఆవేదనకు గురవుతున్నానని తెలిపారు.
కొన్నాళ్ల క్రితం ఆమె భర్త జనార్ధనరావు అనారోగ్యంతో మరణించారని... ఆ సమయంలో కూడా కుటుంబ బాధ్యతలను కుమారులు పూర్తిస్థాయిలో నిర్వర్తించలేదని

కన్నీటి పర్యంతమయ్యారు. భర్త మరణం తర్వాత తాను పూర్తిగా ఒంటరిగా మారిపోయానని... అప్పటి నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని వాపోయారు.
ఇదిలా ఉండగా... తాను కష్టపడి సంపాదించిన సుమారు 1.70 ఎకరాల జీడి తోట ప్రస్తుతం కుమారుల ఆధీనంలోకి వెళ్లిందని ఆమె ఆరోపించారు. ఈ విషయమై మాట్లాడినప్పుడు తనతో అనుచితంగా ప్రవర్తించారని... కొన్నిసార్లు భౌతికంగా కూడా ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు.
ఇప్పటికే కిడ్నీ సమస్యలు, బీపీ, షుగర్, గుండె సంబంధిత అనారోగ్యాలతో బాధపడుతున్నానని... ఈ పరిస్థితిలో సరైన సహాయం అందక ఇబ్బందులు పడుతున్నానని లచ్చమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తున్నప్పటికీ తనను చూసుకునే వారు ఎవరూ లేరని కన్నీళ్లు పెట్టుకున్నారు.
ఈ విషయమై వజ్రపుకొత్తూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. అయితే తన ఫిర్యాదుపై తగిన చర్యలు తీసుకుని రక్షణ కల్పించాలని కోరుతున్నారు. కుటుంబ వివాదం మరింత ముదరకముందే పూర్తి స్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నారు.
అయితే, ఈ ఆరోపణలపై కుమారుల స్పందన తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు విచారణ చేపడితే పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు.
వృద్ధుల సంరక్షణపై మళ్లీ ప్రశ్నలు
ఈ ఘటనతో వృద్ధుల సంరక్షణ, కుటుంబ బంధాలు, ఆస్తి వివాదాల ప్రభావంపై మరోసారి చర్చ మొదలైంది. వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు అండగా నిలవాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపై ఉందని... ఇటువంటి ఘటనలు సమాజంలో ఆందోళన కలిగిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

పరిశ్రమల నిర్వహణకు, కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు పూర్తి సహకారం

డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి ప్రతినిధి , మే 22 (మనసు లో మాట) : పరిశ్రమల నిర్వహణకు, కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ విభాగాల అధికారుల తో కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన డీఐఈపీసీ (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ అండ్ ప్రమోషన్ కమిటీ) సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గత కమిటీ సమావేశంలో చర్చించిన అంశాల పై తీసుకున్న చర్యలు, పారిశ్రామిక అనుమతులు, ఏర్పాటు చేసిన యూనిట్లకు అందించవలసిన ప్రోత్సాహకాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు, పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సహకాలు, అనుమతులు త్వరితగతిన మంజూరుచేసి ప్రోత్సహించాలని అధికారులకు తెలిపారు. పారిశ్రామిక అనుమతులు కొరకు సింగిల్ డెస్క్ పాలసీ లో వివిధ శాఖల వద్ద పెండింగులో గల ధరఖాస్తుల పై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమలు స్థాపనకు వచ్చిన ధరఖాస్తులు పరిశీలించి అర్హత, అశక్తి గల వారికి వెంటనే అనుమతులు, మౌళిక సదుపాయాలు కల్పించాలని, రుణ సదుపాయం పొందేందుకు సహకారం అందించాలని తెలిపారు. అనుమతులు మంజూరు చేసిన యూనిట్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి, ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేటాయించిన భూముల్లో నిర్ణీత సమయంలో సదరు నిర్వాహకులు పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో అనుమతులు రద్దు చేసి కొత్త వారికి కేటాయించాలని ఆదేశించారు. జిల్లాలో మంజూరై ప్రారంభించిన యూనిట్లకు సబ్సిడీ ప్రోత్సాహకాలు అందించాలన్నారు. ముఖ్యంగా పారిశ్రామిక వాడల్లో అవస్థాపనా సౌకర్యాలు కల్పించటంపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, పరిశ్రమలు జనరల్ మేనేజరు కె.పి.కె. ప్రసాద్, ఎల్.డి.ఎం., కె. సత్యనారాయణ, కమిటీ సభ్యులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బలవంతపు వసూళ్ళకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు : ఎస్పీ

విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 22 : కొంతమంది ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారులు ప్రజలకు అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి, వాటిని తిరిగి వసూలు చేసుకొనే క్రమంలో విజయనగరం పట్టణంలో లంకాపట్నం, జొన్నగుడ్డి ప్రాంతాలకు చెందిన కొంతమంది యువతను ఏజంట్లుగా వినియోగించుకుంటున్నట్లు, రుణాలు తీసుకున్న వ్యక్తుల ఆస్తులను, భూములను అక్రమంగా తమ పేరున వ్రాయించుకొంటున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని, ఇటువంటి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా హెచ్చరించారు. ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ - విజయనగరం పట్టణంలో కొంతమంది ఫైనాన్స్ వ్యాపారులు ఇతరుల అవసరాలను ఆసరాగా తీసుకొని, అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి, తిరిగి వాటిని వసూలు చేసుకొనేందుకు లంకాపట్నం, జొన్నగుడ్డి ప్రాంతాలకు చెందిన కొంతమంది యువతను ఏజంట్లుగా వినియోగించుకుంటున్నట్లుగా పోలీసుశాఖ దృష్టికి వచ్చిందన్నారు.
ఫైనాన్స్ వ్యాపారుల ఒత్తిడి, వారి ప్రలోభాలకు లొంగిన కొంతమంది య-ువకులు రుణాలు పొందిన వ్యక్తులను బెదిరించడం, వారి ఆస్తులను, భూములను బలవంతంగా వ్రాయించుకోవడం, వాటికి వీళ్లను కాపలదార్లుగా వినియోగించుకోవడం వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నట్లుగా ఇటీవల కొన్ని ఫిర్యాదులు వచ్చాయన్నారు.
వీటిని జిల్లా పోలీసుశాఖ తీవ్రంగా పరిగణించి, అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న యువకులు, వారిని ప్రేరేపిస్తున్న ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారులపై ప్రత్యేకంగా నిఘా పెట్టామన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకంగా అధికంగా వడ్డీలను వసూలు చేసినా, బలవంతపు వసూళ్లకు పాల్పడినా, రుణాలు తీసుకున్న వ్యక్తులను బెదిరించి, వారి ఆస్తులను, భూములను అక్రమంగా వ్రాయించుకున్నట్లుగా తమ దృష్టికి వస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవన్నారు.
ఇటువంటి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలుకు పంపిస్తామని ఎస్పీ తీవ్రంగా హెచ్చరించారు.

గరివిడిలో ధూళి సమస్యపై వ్యాపారుల ఆందోళన

గరివిడి మే 22, గరివిడిలోని రైల్వే ఫ్లైఓవర్ వంతెన కింద గాంధీ బొమ్మ సెంటర్ పరిసరాల్లో ధూళి కాలుష్యం, దెబ్బతిన్న రహదారుల సమస్య తీవ్రంగా ఉందని స్థానిక వ్యాపార సంస్థల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ మైనింగ్ సంస్థలు, పరిశ్రమలకు చెందిన భారీ వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగించడం వల్ల రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో పాటు ధూళి గాలిలో ఎగిసి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం డి.ఎఫ్.ఎన్,దేవాడ పరిసరాల్లో ఉన్న శ్రీ మహాలక్ష్మి మైన్స్ అండ్ మినరల్స్ సంస్థ ప్రతినిధి భరత్ రెడ్డిని కలిసి వ్యాపారులు వినతిపత్రం అందజేశారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ర్) నిధుల ద్వారా రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అలాగే ధూళి నియంత్రణ కోసం రహదారులపై తరచూ నీటి స్ప్రే చేయించే చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రంపై స్పందించిన ఎస్ఎంఎస్ మైనింగ్ సంస్థ ఇంచార్జ్

భరత్ రెడ్డి సమస్యపై సానుకూలంగా స్పందించారు. రోడ్లలో ఉన్న గోతులను పూడ్చి మరమ్మతులు చేపట్టడంతో పాటు, ధూళి నివారణ కోసం నీటి స్ప్రే కార్యక్రమం నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఆర్.టి.జి.ఎస్.పై కలెక్టర్లకు వర్క్‌షాప్

విజయనగరం, మే 22 (మనసులో మాట) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చురుకైన, డేటా ఆధారిత మరియు పౌర కేంద్రీకృత పాలనను అందించడానికి కట్టుబడి ఉందని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సెక్రటరీ కాటమనేని భాస్కర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పరిపాలనను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లందరికీ శుక్రవారం అమరావతి, ఎ. పి. సెక్రటేరియట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రియల్ టైమ్ గవర్నెన్స్ ఎకోసిస్టమ్, డేటా ఆధారిత పాలనా ఫ్రేమ్‌వర్క్‌లు, పౌర అభిప్రాయ వ్యవస్థలు (పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్), ఎ. ఐ. ఆధారిత పాలనా కార్యక్రమాలపై కలెక్టర్లకు లోతైన అవగాహన కల్పించడమే ఈ వర్క్‌షాప్ యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. సంఘటన ఆధారిత, క్రియాశీల పాలనను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగాల కీలక పాత్రను వివరించారు. డేటా విశ్లేషణ, వాట్సాప్ గవర్నెన్స్, డేటా లేక్ వంటి సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగించి ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ సేధు మాధవన్, ఇ.డి.ఎం. పి. శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రతి విత్తన డిలరు విత్తన మొలక శాతం

పరీక్షించిన తరువాత మాత్రమే రైతుకు విత్తనాలు విక్రయించాలి

ఏ. డి.మధుసూదన్ రావు

బొబ్బిలి, మే 22,(మనసు లో మాట):బాడంగి మండల వ్యవసాయ అధికారి వారి కార్యాలయంలో వ్యవసాయ సహాయ సంచాలకులు మధు సూధన రావు మరియు మండల వ్యవసాయ అధికారి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో బాడంగి మండలంలో గల విత్తనాలు, పురుగుమందులు, ఎరువుల డీలర్లకు సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సమావేశంలో ప్రతి విత్తన డిలరు విత్తన మొలక శాతం పరీక్షించిన తరువాత మాత్రమే రైతుకు విత్తనాలు విక్రయించాలి అని తెలిపారు. అదే విధంగా ఎరువుల డీలర్లు యూరియా మరియు డి.ఏ. పి. నీ ఎరువుల కార్డు ద్వారా మాత్రమే విక్రయాలు జరపాలి అని అదేవిధంగా రాబోయే ఖరీఫ్ 2026 సీజన్ కు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలో గల అందరు డీలర్లు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొనడం జరిగింది.

రాంబిల్లిలో కరువు నివారణపై

అధికారులకు ఎమ్మార్వో ఆదేశాలు

రాంబిల్లి మే 22 మనసులో మాట: రాంబిల్లి మండలంలో నెలకొంటున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కరువు నివారణ చర్యల అమలుకు అన్ని శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని రాంబిల్లి ఎమ్మార్వో పి. సత్యనారాయణ ఆదేశించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కరువు పరిస్థితులు తలెత్తిన సందర్భంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టే విధంగా శాఖలవారీగా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా త్రాగునీటి సరఫరా, పశువులకు మేత, సాగునీటి నిర్వహణ, ఉపాధి హామీ పనుల విస్తరణ, అవసరమైన నిత్యావసర సరుకుల అందుబాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.వ్యవసాయం, పశుసంవర్ధక, నీటిపారుదల, పంచాయతీరాజ్, సివిల్ సప్లై, వైద్య ఆరోగ్య, ఉపాధి హామీ, విద్యుత్ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ గ్రామస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఎమ్మార్వో ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.
ఈ సమావేశంలో ఎంపీడీవో ఎన్. జయమాధవి, ఎంఏఓ సి. సుమంత్, ఈఓపీఆర్‌అండ్‌ఆర్డీ బీవీఎస్. రాజు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం పై వైఎస్సార్‌సీపీ యువనేత విమర్శలు

బ్రిడ్జి, షుగర్ ఫ్యాక్టరీ పై ప్రశ్నలు.

రోలుగుంట మనసులో మాట మే 22.

అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. జిల్లా యువజన విభాగం నాయకుడు గొంతు సిద్దు మాట్లాడుతూ, గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నదేమిటంటే, పెట్రోల్, డీజిల్, విద్యుత్ చార్జీలు తగ్గించడంలో ప్రభుత్వం విఫలమైందని, దీనివల్ల పేద మరియు మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వెనుకబడి ఉందని విమర్శించారు. చోడవరం నుంచి నర్సీపట్నం వరకు ఉన్న రహదారి దుస్థితిని ప్రస్తావిస్తూ, కనీస సౌకర్యాలు కూడా లేకుండా ప్రజలు ప్రయాణం చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే విజయరామరాజుపేట వద్ద ఉన్న బ్రిడ్జి నాలుగేళ్లుగా శిథిలావస్థలోనే ఉందని, దానిపై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చోడవరం షుగర్ ఫ్యాక్టరీ విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో రైతులకు అనేక ప్రయోజనాలు కల్పించామని, ప్రస్తుతం ఆ దిశగా ఎలాంటి చర్యలు కనిపించడం లేదన్నారు. ఇక రాజకీయంగా ప్రతిపక్ష కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయని ఆరోపిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో స్థానిక యువజన విభాగ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

భూగర్భ జలాలు అడుగంటుతున్న వేళ..

నీటిని తరలించి మా ప్రాంతాన్ని ఎడారి చేయవద్దు

సిపిఎం నాయకులు కిల్లంపల్లి రామారావు డిమాండ్

నెల్లిమర్ల,మే 22,మనసులో మాట:

నెల్లిమర్ల చంపావతి నదినుంచి నీటిని తరలించి జరజాపు పేట, నెల్లిమర్ల ప్రాంతాలను ఎడారి చేయవద్దని సిపిఎం నాయకులు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. శుక్రవారంథామస్ పేట లో ఆయన అప్పల కొండయాంబ వాటర్ వర్క్స్ వద్ద చంపావతి నదిలో నూతనంగా నిర్మిస్తున్న మంచి నీటి పథకం పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు రామారావు మాట్లాడుతూ చంపావతి నదిలో నిర్మిస్తున్న మంచి నీటి పథకం ద్వారా విజయనగరం కి నీటిని తరలిస్తే భూగర్భ జలాలు అడుగంటి పోయి జరజాపు పేట, నెల్లిమర్ల ప్రాంతాలు ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగాచంపావతి నదిలో నిర్మిస్తున్న నీటి పథకం వల్ల జరజాపు పేట, నెల్లిమర్ల, మొయిద, పూతిక పేట గ్రామాలకు చెందిన మంచినీటి పథకాలు, ఇంటిబోర్లు, వ్యవసాయం బోర్లు అడుగంటి నీరు అందే పరిస్థితి ఉండబోదన్నారు. అలాగే విజయనగరం నీటి అవసరాలు కోసం నీటిని తరలించి జరజాపు పేట, నెల్లిమర్ల ప్రాంతాలను ఎడారిగా మారుస్తారా అని ప్రశ్నించారు. అంతే కాకుండా గతంలో విజయనగరం నీటి అవసరాలు కోసం మంచినీటి పథకం నిర్మిస్తే ఈ ప్రాంతం నీటి ఎద్దడి ఏర్పడకుండా పోరాటం చేసి చెక్ డాం ఏర్పాటు చేసుకున్నామని గుర్తుచేశారు. ఇప్పటికే నెల్లిమర్ల, జరజాపు పేట ప్రాంతాల్లోభూగర్భ జలాలు అడగంటి గత కొన్ని నెలలుగా మంచినీరు అందక స్థానికులు ఇబ్బందులుపడుతున్నారని మళ్ళీ ఇక్కడ బారీ మంచినీటి పథకం ఏర్పాటు చేసినీటిని తరలిస్తే జరజాపు పేట, నెల్లిమర్ల తదితర ప్రాంతాలను ఎడారిగాచేయవద్దని చేయవద్దని కోరారు. కాగా జరజాపు పేట మంచి నీటి పథకం నుంచి జ్యూట్ మిల్ కి వెళ్లే దారిలో చెక్ డాం నిర్మించి నీటి నిల్వ చేసిన తరువాత నీటి పథకం నిర్మించాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే నీటి కోసం రెండు గ్రామాల ప్రజలు రోడ్డు మీదకు వచ్చి పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కనకల పద్మనాభం పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో

అర్జీదారులకు ఉచిత భోజన పంపిణీ ప్రారంభం

పాడేరు రూరల్ మే 22 మనసు లో మాట

సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) పాడేరు మరియు 'అన్న క్యాంటీన్' సంయుక్త ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే అర్జీదారుల కోసం ఉచిత భోజన పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిషాంతి. టి, జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ సంయుక్తంగా ప్రారంభించారు.

ప్రతి వారం జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం పాడేరు వచ్చే గిరిజనులు, పేద ప్రజలు ఆకలితో ఇబ్బందులు పడకుండా చూడటం ప్రభుత్వ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కొంతమంది భోజనం చేయలేక ఆకలితోనే తిరిగి వెళ్లే పరిస్థితులు ఉండటంతో ఈ ఉచిత భోజన సదుపాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఐటీడీఏ పాడేరు విభాగం మరియు అన్న క్యాంటీన్ నిర్వాహకుల సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ సెల్‌కు వచ్చే అర్జీదారులందరికీ ఉచితంగా భోజనం అందజేయనున్నట్లు కలెక్టర్ నిషాంతి తెలిపారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కలెక్టర్, సుదూర ప్రాంతాల నుంచి ఎన్నో ఆశలతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కనీస వసతులు కల్పించడం తమ బాధ్యత అని చెప్పారు. అందులో భాగంగానే ఈ ఉచిత భోజన పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సదుపాయాన్ని అర్జీదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అనంతరం కలెక్టర్ భోజనం చేస్తున్న ముంచింగిపుట్టు మండలానికి చెందిన అర్జీదారులతో మాట్లాడి భోజనం నాణ్యతపై ఆరా తీశారు. అలాగే కొయ్యూరు మండలం యూసీడీ పాలెం గ్రామానికి చెందిన బలరామునితో మాట్లాడి భోజన సదుపాయం ఎలా ఉందో తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏవో హేమలత, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పీబీకే పరిమళ, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్న క్యాంటీన్ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాబా ప్రభంజనం.. దువ్వాడ శ్రీధర్ నాయకత్వం కోసం ప్రజానీకం ఎదురుచూపులు...

మూడు దశాబ్దాల నమ్మకం ముక్కుసూటి పోరాటం- మూడు ప్రధాన అంశాలతో టీడీపీకి సవాల్

పలాస మే 22 మనసులో మాట.

'నేను లోకల్.. సోంపేట నుంచి పలాస వచ్చి మాపై దౌర్జన్యమా?' అంటూ ఎమ్మెల్యే గౌతు శిరీష తీరును దువ్వాడ శ్రీధర్ బహిరంగ సభలో నిలదీయడంతో పలాస రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. న్యాయవాదిగా, పీఏసీఎస్ మాజీ చైర్మన్‌గా, సామాజిక వేత్తగా మూడు దశాబ్దాలుగా ప్రజల మధ్యనే ఉంటూ 'మీ ఇంటి బిడ్డ' అన్న గుర్తింపు తెచ్చుకున్న దువ్వాడ (బాబా) వైపు పలాస ప్రజలు ఆశగా చూస్తున్నారు. 'మా కష్టం తెలిసినోడు, మా కోసం కొట్లాడేటోడు కావాలి' అన్న మాట గ్రామగ్రామాన వినిపిస్తోంది. 'రెంటికీ చెడ్డ రేవడి'లా ఉన్న పలాసకు దువ్వాడే దిక్కు అన్న భావన బలపడుతోంది. ప్రజలు ఆయన నాయకత్వం కోసం ఎదురుచూస్తున్న తీరు, ఆదరించడానికి సిద్ధమవుతున్న వైనం టీడీపీ శిబిరంలో గుబులు రేపుతోంది.

వైఎస్ఆర్సీపీ అధిష్టానం తాడేపల్లి శిబిరంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దువ్వాడ శ్రీధర్ కొనసాగిస్తున్న పోరాటంపై ప్రత్యేకంగా ఆరా తీస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మువ్వల నగేష్ ఘటనలో బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా, నారా లోకేష్ ఇచ్చిన హామీని నిలబెట్టుకునేలా ఆయన చేస్తున్న ఉద్యమం తాడేపల్లి పెద్దల దృష్టికి వెళ్లింది. రెండేళ్లు గడుస్తున్నా నగేష్ కేసులో న్యాయం జరగకపోవడం, ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే ఒక్కసారి కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లకపోవడంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో దువ్వాడ చేస్తున్న న్యాయ పోరాటానికి గ్రామాల్లో మద్దతు పెరుగుతోంది.

పలాస జిల్లా సాధన కోసం దువ్వాడ శ్రీధర్ కొనసాగిస్తున్న ఉద్యమం మరో కీలక అంశం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని పక్కన పెట్టారని, జిల్లా ఏర్పాటుపై ప్రభుత్వం నుంచి స్పష్టత లేదని ఆయన వరుస సమావేశాల్లో ఎండగడుతున్నారు. 'పలాస ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టనివ్వను' అంటూ యువతను కదిలిస్తున్నారు. దీనికి తోడు నియోజకవర్గంలో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు జరుగుతున్న మద్యం విక్రయాలు, ప్రతి వీధిలో విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్ షాపుల వ్యవహారాన్ని దువ్వాడ ఆధారాలతో సహా బయటపెడుతున్నారు. రోజుకు రూ.6 లక్షలు, ఏడాదికి రూ.20 కోట్ల మేర అక్రమ వసూళ్లు జరుగుతున్నా 'కంచె చేను మేస్తే ఎవరికి చెప్పుకోవాలి' అన్న పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటితో పాటు అధికార పార్టీ నేతలు కొనసాగిస్తున్న భూదందాలపై కూడా దువ్వాడ గళం వినిపిస్తుండటంతో టీడీపీ నాయకులు ఇరుకున పడుతున్నారు.

'పలాస పీఏసీఎస్ భవనం వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలోనే నిర్మించుకున్నాం. నేను చైర్మన్‌గా ఉన్నప్పుడే స్థల సేకరణ చేశా. ఆ స్థలంలోనే తర్వాత వచ్చిన అధ్యక్షులు భవనం కట్టారు' అంటూ దువ్వాడ శ్రీధర్ బల్ల గుద్ది చెబుతున్నారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే గౌతు శిరీష గానీ, గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన ఆమె తండ్రి గౌతు శివాజీ గానీ పీఏసీఎస్‌కు సెంటు భూమి కూడా ఇచ్చిన దాఖలాలు లేవంటూ ఆయన సభాముఖంగా నిలదీస్తున్నారు. రైతు సంక్షేమాన్ని పట్టించుకోలేదన్న ఆరోపణలకు టీడీపీ వద్ద సమాధానం కరువైంది. వైఎస్ఆర్సీపీ హయాంలో రైతులకు జరిగిన మేలును గుర్తు చేస్తూ, ప్రస్తుత పాలనలో జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఆయన ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.

రాజకీయ పోరాటంతో పాటు ఒక సామాజిక వేత్తగా, ఆధ్యాత్మిక దృక్పథంతో దువ్వాడ శ్రీధర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల మనసు గెలుచుకుంటున్నాయి. నియోజకవర్గంలోని వాసుదేవస్వామి ఆలయం, కాశీ విశ్వేశ్వర ఆలయం, పలు గ్రామదేవతల ఆలయాల అభివృద్ధికి ఆయన లక్షల్లో ఆర్థిక సాయం అందించారు. ప్రతి పండుగకు, ప్రత్యేక రోజుల్లో నిరంతరం కొనసాగిస్తున్న మహా అన్నదాన కార్యక్రమాల్లో వేలాది మంది పేదలు ఆకలి తీర్చుకుంటున్నారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చుల కోసం, పిల్లల చదువుల కోసం వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం చేస్తూ 'బాబా' అన్న పేరును సార్థకం చేసుకుంటున్నారు. 'సేవే మార్గం.. పోరాటమే ఆయుధం' అన్నట్టుగా ఆయన వ్యవహార శైలి ఉందని స్థానికులు కొనియాడుతున్నారు.

'ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడేది లేదు. నాతో నడిచిన కార్యకర్త కంట కన్నీరు చూడలేను. పలాస నియోజకవర్గ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తా' అని దువ్వాడ స్పష్టం చేశారు. 'కుక్క కాటుకు చెప్పు దెబ్బే' అన్నట్టు బెదిరింపులకు ఎదురుదాడి చేసే ఆయన ధీరత్వం, పోరాట పట్టుదల యువతను, కేడర్‌ను విశేషంగా ఆకర్షిస్తోంది. 'పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కడం కొత్త కాదు, ప్రజల కోసం జైలుకైనా సిద్ధం' అన్న ఆయన మాటలు కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్నాయి.

రాజకీయ వర్గాల సమాచారం ప్రకారం 2029 ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ తరఫున దువ్వాడ శ్రీధర్ బరిలోకి దిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. 'నిప్పు లేనిదే పొగ రాదు'.. మూడు దశాబ్దాలుగా ప్రజల మధ్యనే ఉంటూ సంపాదించుకున్న నమ్మకం, స్థానికత, ముక్కుసూటి తనం ఆయనకు కలిసొచ్చే అంశాలు. 'అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు' అన్నట్టు ఆయన ప్రభంజనాన్ని ఆపడం కష్టమన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. తాడేపల్లి శిబిరం సైతం పలాసలో దువ్వాడ పోరాటాలపై సానుకూలంగా ఉన్నట్లు, క్షేత్రస్థాయి నివేదికలు తెప్పించుకుని సమీక్షిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన ప్రజాదరణ, సేవా దృక్పథం, పోరాట పటిమపై అధిష్టానం సంతృప్తితో ఉన్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు.

'బాబా పోటీ చేస్తే స్వచ్ఛందంగా గెలిపించుకుంటాం' అని మహిళలు, యువత, రైతులు, మత్స్యకారులు బహిరంగంగానే చెబుతున్నారు. 'గాలి దుమారం రేగింది.. ఇక పాత లెక్కలు మారిపోవాల్సిందే' అని పలాస ప్రజానీకం తేల్చి చెబుతోంది. మూడు దశాబ్దాల నమ్మకమే పెట్టుబడిగా, ప్రజా పోరాటాలే ఆయుధంగా, సేవా కార్యక్రమాలే వారధిగా పలాసలో 'బాబా' శకం మొదలైందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రజా న్యాయస్థానంలో తుది తీర్పు 2029లో వెలువడనుంది.

ఆమదాలవలసను అందాలవలస చేస్తాం

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

ఆమదాలవలస/శ్రీకాకుళం, మే 22 (మనసులో మాట)
డబ్బులు పంచే ఆలోచనతో కాకుండా.. సంపద పెంచే ఆలోచనతో కూటమి సర్కారు ముందుకు వెళుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శుక్రవారం నాడు ఆముదాలవలస నియోజకవర్గం పరిధిలో స్థానిక ఎమ్మెల్యే, పియూసి చైర్మన్ కూన రవికుమార్ తో కలసి ఆయన పర్యటించారు. తొలుత వంజగి దగ్గర శ్రీ వెంకటేశ్వర ఆలయంలో 15వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, యజ్ఞ పూర్ణాహుతి కారక్రమంలో పాల్గొన్నారు. అక్కడి నుండి ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధి జగ్గుశాస్త్రులపేట వద్ద 3.82 కోట్లతో నిర్మిస్తున్న 33/11 కెవి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం బూర్జ మండలం మదనాపురం కూడలి నుండి అల్లెన వరకు ఆరుకోట్ల ఎన్ఆర్జీఎస్ నిధులతో నిర్మించిన బిటి రోడ్డును ప్రారంభించారు. ఈ సంధర్భంగా అల్లెన వరకు రోడ్ షో నిర్వహించి.. అక్కడ జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రామ్మోహన్ నాయుడు.. శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన జిల్లా కాదని.. అవకాశాల జిల్లా అంటూ స్పష్టం చేశారు. ప్రజల తోడ్పాటు ఉంటే వేగంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తామని తెలిపారు. నూతన ప్రాజెక్టులు జిల్లాకు తీసుకురావాలని ప్రయత్నిస్తే పోరాటాలతో కొందరు వాటిని అడ్డుకోవడం బాధాకరమని అన్నారు. అభివృద్ధిపై అవగాహన ఉన్న వ్యక్తి, చదువుకున్న వ్యక్తి కూన రవికుమార్ ఆముదాలవలస ఎమ్మెల్యేగా ఉన్న నేపథ్యంలో.. తామిద్దరం ఆమదాలవలసను అందాల వలసగా మార్చేందుకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. అందులో భాగంగానే బూర్జ మండలం అల్లెన గ్రామ ప్రజల దశాబ్దాల కల.. మూడున్నర కిలోమీటర్ల రోడ్డు నిర్మించుకున్నామని, తద్వారా 20 కిలోమీటర్ల ప్రయాణ భారం తగ్గిందని తెలిపారు. కనెక్టివిటీ పేరుగడంతో అభివృద్ధితో పాటు గతంలో 10 లక్షలు ఉన్న భూములు నేడు 50 లక్షలకు చేరాయని అన్నారు. బూర్జ మండలాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని, ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో 400కిలోమీటర్ల రోడ్లను వేశామని స్పష్టం చేశారు. అల్లెన గ్రామంలో ఎంపీ లాడ్స్ నిధుల నుండి కమ్యూనిటీ భవనం, విద్యుత్ లైన్లు, మదనాపురం కూడలిలో బస్ షెల్టర్ ను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి వైపు బలమైన అడుగులు వేస్తున్నాయని స్పష్టం చేశారు. గతంలో నేతలు ముద్దులు పెట్టి ఆకాశంలో చుక్కలు చూపించారని.. వాయిదాల పద్ధతిలో సంక్షేమాన్ని అందించారని ఆరోపించారు. కూటమి పై నమ్మకంతో పెద్ద మెజారీతో బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గొప్ప పరిపాలనను చేరువ చేస్తున్నామని అన్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో అందిస్తున్నామని అన్నారు. పెరిగిన ఫించన్లు, ఉచిత గ్యాస్, ఫ్రీ బస్, తల్లికి వందనం పథకాలను లబ్ధిదారులకు చేరువ చేశామని తెలిపారు. లక్షల కోట్ల పెట్టుబడుల రాకతో భవిష్యత్ లో ఉపాధి విప్లవాన్ని సృష్టిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు.

మదనాపురం -- అల్లెన గ్రామాల మధ్య రూ.6 కోట్లతో నిర్మించిన బీటీ రహదారి ప్రారంభం

ఆమదాలవలస నియోజకవర్గంలోని బూర్జ మండలంలో మదనాపురం నుండి అల్లెన గ్రామం వరకు రూ.6 కోట్ల నిధులతో నిర్మించిన నూతన బీటీ రహదారిని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస గౌరవ శాసనసభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ తో పాటు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ రహదారి నిర్మాణ పనులు కేవలం ఆరు నెలల వ్యవధిలోనే పూర్తికావడం విశేషంగా నిలిచింది. ఈ రహదారి అందుబాటులోకి రావడంతో మదనాపురం, అల్లెనతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత సులభతరం కానుంది. ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తక్కువ సమయంలో తరలించుకునే వీలుతో పాటు విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవల రాకపోకలకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడనుంది. శాసన సభ్యులు కూన రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్య రంగాల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లో

అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరిన్ని మౌలిక వసతుల ప్రాజెక్టులు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమానికి మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై ఆనందం వ్యక్తం చేశారు. కొత్త రహదారి నిర్మాణంతో తమ ప్రాంతానికి కొత్త ఊపిరి వచ్చిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మాజీ శాసన మండలి సభ్యులు పీరుకట్ల విశ్వప్రసాద్, ఇన్ చార్జ్ ఆర్డీఓ వేణుగోపాల్, ఎపిఈపిడిసిఎల్ ఎస్ఈ కృష్ణమూర్తి, ఈఈ యోగీశ్వరరావు, కవ్రక్షన్ ఈఈ పి. ఆనంద్, ఎడిలు బి. రవి కుమార్, పి. నారాయణరావు, జగదీష్, ఎ. ఈ. శ్రీనివాస సాహు, ఆముదాలవలస జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్, కూటమి నేతలు, శ్రేణులు పాల్గొన్నారు.

నాతవలస లో మహిళలు,ఆటో డ్రైవర్స్ తో డెంకాడ పోలీసులు అవగాహన సదస్సు

డెంకాడ ఎస్ ఐ సన్యాసినాయుడు

నెల్లిమర్ల,మే 22,మనసులో మాట:
డెంకాడ మండలం నాతవలస గ్రామంలో మహిళల భద్రతే లక్ష్యంగా ముందుకు దూసుకు వెళ్తున్న డెంకాడ ఎస్ ఐ సన్యాసినాయుడు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత మరియు నిబంధనలను గూర్చి ఆటో డ్రైవర్లను కూడా కార్యక్రమానికి ఆహ్వానించి, వారికి కూడా కొన్ని చట్ట నిబంధనలను గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సన్యాసినాయుడు మాట్లాడుతూ సమాజంలో మహిళలకు భరోసా కల్పించడమే పోలీసుల ప్రథమ కర్తవ్యం అని స్పష్టం చేశారు. బాలికల విషయంలో ఎదురయ్యే ఈవ్ టీజింగ్ వంటి సమస్యలను తల్లిదండ్రులు ఏమాత్రం ఉపేక్షించకుండా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.
మహిళల విషయంలో ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన యెడల వారిపై చట్టపరంగా కఠిన శిక్షలు అమలు చేయాల్సి ఉంటుందని తెలియజేశారు.
అదేవిధంగా యువత మొత్తు పదార్థాలకు బానిస కాకుండా సక్రమ రీతిలో నడుచుకోవాలని తెలిపారు. అంతేకాకుండా యువత బెట్టింగ్ కార్యకలాపాలపై అప్రమత్తంగా వ్యవహరించాలని లేనియెడల వారిపై ప్రత్యేకంగా ఏర్పాటయి ఉందని తెలిపారు. అంతేకాకుండా ఆటో డ్రైవర్స్ మహిళా ప్రయాణికులు పట్ల గౌరవంగా వ్యవహరించాలని లేనియెడల కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.
మహిళలు తమ యొక్క సెల్ ఫోన్ల నందు శక్తి యాప్ ను పొందుపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డెంకాడ ఎస్ ఐ ఏ సన్యాసినాయుడు తోపాటు వారి సిబ్బంది,గ్రామ ప్రజలు, మహిళలు,ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆపరేషన్ క్లీన్ స్వీప్ విజయవంతం చేయాలి : కమిషనర్

విజయనగరం, మే 22 (మనసులో మాట) :
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని సిబ్బందికి కమిషనర్ బాలస్వామి సూచించారు. ఈ మేరకు ఈరోజు ఆయన ఛాంబర్ లో ప్రజారోగ్య, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి జూన్ 20వ తేదీ వరకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నాలుగు వారాలు పాటు చేపట్టనున్న విధి విధానాలపై కార్యచరణ ప్రణాళిక రూపొందించామన్నారు. శనివారం ఉదయం గుర్తించిన రెడ్,ఎల్లో,బ్లాక్ స్పాట్ల నిర్మూలన, రోడ్డు మార్కింగ్స్, పెయింటింగులు వేయనున్నామని తెలిపారు. శుభ్రతా కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఈఈ ప్రసాదు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, డిఈలు శ్రీనివాసరావు, నర్సింహారెడ్డి, ఏఈలు, పారిశుధ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

టిడిఆర్ కమిటీ సమావేశం
గతంలో నగరంలో జరిగిన రహదారి అభివృద్ధి ప్రక్రియలో పెండింగ్ లో ఉన్న బదిలీ చేయదగిన అభివృద్ధి హక్కులు అంశమై ప్రభుత్వం నియమించిన ఉన్నత స్థాయి కమిటీ (టిడిఆర్ కమిటీ) సమావేశం జరిగింది. శుక్రవారం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి ఛాంబర్ లో రెవెన్యూ, దేవదయ శాఖ, మాన్సాస్, పట్టణ ప్రణాళిక విభాగం, అర్బన్, రూరల్ సర్వేయర్ల అధికారులతో జరిగిన సమావేశంలో టిడిఆర్ అంశమై కూలంకషంగా చర్చించి, తగు నిర్ణయాలు తీసుకోనున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, టౌన్ ప్లానింగ్ విధివిధానాలను అనుసరించి టిడిఆర్ ల మంజూరుకు నిర్ణయించారు. సాంకేతికపరంగా ఇబ్బందులు లేని అంశాలను తక్షణమే పరిష్కరించాలని కమిటీ నిర్దేశించింది. ఈ సమావేశంలో కమిషనర్ బాలస్వామి, ఆర్డీవో ఎస్. సుధా సాగర్, దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సుజాత, రీజనల్ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ చామంతి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు, డిప్యూటీ తహసిల్దార్ స్వర్ణకుమార్ సర్వేయర్లు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే అదితి

విజయనగరం, మే 22 (మనసులో మాట) :
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు తన క్యాంపు కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన 40 సమస్యల వినతులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

మండల వ్యాప్తంగా భీభత్సమైన ఈదురు గాలులు

గజపతినగరం మే 22 తేదీ (మనసులో మాట):-
గత వారం రోజులుగా 43 డిగ్రీలకు పైగా బీభత్సమైన వడగాలులతో ఎండ తీవ్రతకు అల్లాడిపోయిన మండల వాసులు శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో ఒక్కసారిగా వాతావరణం లో మార్పులు చోటుచేసుకుని బీభత్సమైన ఈదురు గాలులతో ఎక్కడికక్కడ చెట్లు, కొన్నిచోట్ల ఫ్లెక్సీలు నేలకొరిగాయి. వాతావరణం లో వచ్చిన మార్పులకు కొంత మేర గందరగోళం ఏర్పడిన ఎండలు వేడి నుండి కొంత ఉపశమనం పొందారు.

మేడకొండపై అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు

సమీప రైతు అధికారులుకు ఫిర్యాదు



ఎస్. రాయవరం, మే22,(మనసులో మాట): మండలంలోని పెద్ద గుమ్ములూరు గ్రామపరిధిలో సర్వేనెంబర్ 93 మేడకొండ వద్ద అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నట్లు సమీపరైతు ఫిర్యాదుచేయటంతో అయిదు ట్రాక్టర్లు, ఒకజెసిబిని అధికారులు పట్టుకున్నారు. మేడకొండ నక్కపల్లి సమీపంలో ఉండడంతో డి పట్టా భూమిలో రెవిన్యూ, మైన్స్ అధికారులు అనుమతులు లేకుండా గ్రావెల్ తవ్వకాలు జరిపి ట్రాక్టర్ల ద్వారా నక్కపల్లి సమీపంలో ఒక ప్రైవేట్ లేఅవుట్ కు తరలిస్తున్నారు.అంతేకాకుండా సమీపంలోని భూముల్లో మార్గం పెట్టి అదే భూమిలోని రాత్రి సమయంలో గ్రావెల్ తవ్వడంపై రైతు మాతా సూరిబాబు రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రావెల్ కి వెళ్తున్న ట్రాక్టర్లను ఆపగా మాకు ఎ.ఎం.ఆర్ అనుమతులు ఉన్నాయని బదులిచ్చారు. రెవెన్యూ, మైన్స్ అనుమతులు లేకుండా తరలించడానికి కుదరదని అనడంతో నక్కపల్లి ఎస్సై సన్నీ బాబు వచ్చేసరికి కొన్ని ఖాళీ ట్రాక్టర్లు, ఒక జెసిబి అక్కడ నుంచి వెళ్ళిపోగా మరో జెసిబి ,ఐదు ట్రాక్టర్లను పట్టుకోవడంతో రీ సర్వే డిటి సూరి, వీఆర్వోలు నూకరాజు, అప్పారావు వాటిని స్వాధీనం చేసుకొని పోలీసుల సహకారంతో అడ్డరోడ్డులోని పోలీస్ సర్కిల్ కార్యాలయం కు తరలించారు. ఇంత పెద్ద ఎత్తున గ్రావెల్ తవ్వకాలు తరలింపు వెనుక అధికార పార్టీ నాయకులు అండదండలు ఉన్నాయని పలువురు విమర్శిస్తున్నారు.

జాతీయ రహదారిపై అక్రమ పార్కింగ్‌పై నిఘా వాహనదారులకు జరిమానాలు

యలమంచిలి టౌన్, మే 22, మనసులో మాట, మండలంలోని జాతీయ రహదారి -16 పై నిబంధనలకు విరుద్ధంగా, అనుమతి లేకుండా వాహనాలు పార్క్ చేసే వారిపై యలమంచిలి రూరల్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. శుక్రవారం రూరల్ ఎస్ఐ ఉపేంద్ర ఆధ్వర్యంలో పోలీసులు హైవేపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. రహదారి భద్రతకు విఘాతం కలిగిస్తూ, ప్రమాదాలకు కారణమయ్యేలా రోడ్డుపై నిలిపి ఉంచిన పలు మోటారు వాహనాలకు పోలీసులు భారీగా జరిమానాలు విధించారు. అనంతరం పులపర్తి జంక్షన్ వద్ద ఆటో డ్రైవర్లతో ప్రత్యేకంగా సమావేశమై రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రహదారి నిబంధనలు పాటించాలని ఆటో డ్రైవర్లు ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని హెచ్చరించారు. జంక్షన్ల వద్ద రహదారికి ఇరువైపులా అడ్డదిడ్డంగా ఆటోలను నిలపడం వల్ల ఇతర వాహనదారులకు ఇబ్బంది కలగడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. నిర్దేశిత ప్రాంతాల్లోనే వాహనాలను పార్క్ చేయాలని సూచించారు. ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలను కలిగి ఉండాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బందితో పాటు స్థానిక ఆటో కార్మికులు, వాహనదారులు పాల్గొన్నారు.

గ్రామాలలో మౌలికవసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట

రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి ప్రతినిధి, మే 22 (మనసులో మాట): గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. అనకాపల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శుక్రవారం గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం లో టిడిపి శ్రేణులు వివిధ సమస్యలపై ఆయనకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,మంత్రి నారా లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ల ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జుల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.అనంతరం అనకాపల్లి నియోజకవర్గంలో పలు గ్రామాలలో సామాజిక భవనాలను నిర్మించాలని వారిని కోరగా మాజీ మంత్రి, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ సహకారంతో కృషి చేస్తామని అన్నారు.అలాగే అనకాపల్లి మండలం బొలువాడ, మెట్టపాలెం లలో రోడ్లు, కాలువల నిర్మాణం కోసం వినతిపత్రం అందజేశారు. అనకాపల్లి మండలంలో పలు గ్రామాలలో వాటర్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంతేకాకుండా అనకాపల్లి మండలంలోని పలు గ్రామాలలో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలనీ గ్రామ టీడీపీ నాయకులు కోరగా ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు,పెద్ద ఎత్తున ప్రజలు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

లంకెలపాలెంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

జనతా వారదిలో ఎంపీ సి ఎమ్ రమేష్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి శ్రేణులు...-ముఖ్య అతిథులుగా ద్వారపురెడ్డి, బొడ్డేడ..

అనకాపల్లి రూరల్, మే 22 (మనసులో మాట): బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లాలో బిజెపి పార్టీ జనతా వారది జిల్లా కన్వీనర్ గొర్లి రామునాయుడు గారి ఆధ్వర్యంలో జనతా వారధి కార్యక్రమం స్థానిక ఎంపీ సీఎం రమేష్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. అనకాపల్లి జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎంపీ సీఎం రమేష్ క్యాంప్ కార్యాలయంలో జనతా వారధి ద్వారా ప్రజల నుండి వినతలు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి అనేక సమస్యలు వారధి కార్యక్రమంలో బిజెపి నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా లంకెలపాలెం ప్రధాన కూడలిలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని జిల్లా వాసుల నుంచి వినతి పత్రం వచ్చింది. అలాగే పెందుర్తి, చోడవరం, యలమంచిలి, నర్సీపట్నం, తదితర ప్రాంతాల నుంచి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని జనతా వారధి లో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ద్వారపురెడ్డి పరమేశ్వరావు, బొడ్డేడ నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కారానికి చక్కని వేదిక ఈ జనతా వారధి కార్యక్రమం అని వారు కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సీఎం రమేష్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయా ప్రాంతాల స్థానిక బిజెపి నాయకులను పరమేశ్వరరావు, నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు,గుండా అయ్యప్పశెట్టి, మడక రాజేశ్వరి, ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములకలపల్లి రాజు, మంగరాజు , దూది రాజేష్, గోవిందు , తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి వివాదం ముదిరి మహిళలపై దాడి...

టెక్కలి : మే 22 (మనసులో మాట)

టెక్కలి మండలం భగవాన్‌పురం గ్రామంలో కుటుంబ ఆస్తి వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సొంత అన్న కుటుంబ సభ్యులు తన ఇంటిని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో పాటు తనపై, తన కుమార్తెపై దాడికి పాల్పడ్డారని అల్లు లక్ష్మి ఆరోపించారు. ప్రస్తుతం బాధితులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితురాలు అల్లు లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం. వివాహానంతరం వ్యక్తిగత కారణాలతో భర్తింటిని విడిచి పుట్టింటి ప్రాంతమైన చింతలగార కొత్తపేటకు వచ్చి ఇద్దరు కుమార్తెలతో

జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. కుటుంబ పరిస్థితులను గమనించిన బంధువు పొన్నాడ సూర్యనారాయణ తనకు ఆశ్రయం కల్పిస్తూ ఇల్లు ఇచ్చినట్లు తెలిపారు. ఇంతలో పెద్ద కుమార్తె మహాలక్ష్మి పనికి వెళ్తున్న సమయంలో గోడ కూలి మృతి చెందడంతో కుటుంబం మరింత కష్టాల్లో పడిందన్నారు. అనంతరం చిన్న కుమార్తెతో కలిసి జీవనం కొనసాగిస్తుండగా ఆస్తి విషయంలో అన్న కుటుంబంతో విభేదాలు తలెత్తినట్లు తెలిపారు. పెద్దమనుషుల సమక్షంలో సమస్యను పరిష్కరిస్తామని చెప్పినా, అనంతరం తమకు కేటాయించిన ఇంటినే బలవంతంగా ఆక్రమించారని ఆరోపించారు. ఆస్తి గురించి ప్రశ్నించగా దుర్భాషలాడుతూ దాడులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. గతంలో కూడా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించగా ఒత్తిళ్ల మధ్య రాజీ పత్రాలపై సంతకాలు తీసుకున్నారని ఆరోపించారు. తాజాగా మరోసారి వివాదం చెలరేగడంతో పొన్నాడ నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు ఇంట్లోకి దూరి తనపై, కుమార్తె కృష్ణవేణిపై దాడి చేశారని తెలిపారు. జుట్టు పట్టుకుని ఈడ్చడం, కర్రలతో కొట్టడం, కత్తితో దాడి చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. అడ్డుకునేందుకు వచ్చిన మహిళలను కూడా బెదిరించినట్లు తెలిపారు. దాడి అనంతరం పోలీస్ స్టేషన్‌కు వెళ్తుండగా మార్గమధ్యంలో మరోసారి అడ్డగించి బెదిరింపులకు పాల్పడ్డారని బాధితులు పేర్కొన్నారు. "మేము అధికార పార్టీకి చెందిన వాళ్లం.. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు" అంటూ హెచ్చరించారని ఆరోపించారు. గాయపడిన అల్లు లక్ష్మి, కృష్ణవేణి స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అల్లు లక్ష్మి ఆరోగ్యం కొంత మెరుగుపడినప్పటికీ, కృష్ణవేణి పరిస్థితి ఇంకా ఆందోళనకరంగానే ఉందని వైద్యులు పరిశీలనలో ఉంచినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

ఆర్టీసీలో కారుణ్య నియామకాలు

శ్రీకాకుళం

(మనసులో మాట), మే 22: ఆర్టీసీలో కారుణ్య నియామకాలు చేపట్టినట్లు ప్రజా రవాణా అధికారి సిహెచ్. అప్పలనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో విధి నిర్వహణలో మృతి చెందిన ఆర్టీసీ ఉద్యోగుల కుటంబసభ్యులకు, మెడికల్ గా అన్ఫిట్ అయిన వాళ్ళ కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక ఉత్తర్వులు అందచేశారు. 8 మందికి కండక్టర్ లుగా, ఎస్. కోట, పాలకొండ, టెక్కలి, పలాస డిపోలకు నియమించినట్లు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ అధికారిణి కృష్ణవేణి, శ్రీకాకుళం 1,2 వ డిపో మేనేజర్లు అమరసింహుడు,

శర్మ, తదితరులు పాల్గొన్నారు.

2027 సెప్టెంబరు నాటికి జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత సాదిద్దాం

జులై 21 నుంచి రెండోవిడత అక్షరాంధ్ర- ఈ దఫా 1,25,469 మందిని అక్షరాస్యులను చేయాలి

- జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎస్.సేధు మాధవన్

విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 22:
2027 సెప్టెంబరు నాటికి జిల్లాలో శత శాతం అక్షరాస్యతను సాధించేందుకు కృషి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా, 2027 సెప్టెంబరు నాటికి అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని మన ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, జిల్లాలో దానిని సాధించేందుకు అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. తమ ఛాంబర్లో శుక్రవారం నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, జులై 21 నుంచి ప్రారంభం కానున్న రెండో విడత అక్షరాంధ్ర కార్యక్రమానికి జిల్లానుంచి 15 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసున్న సుమారు 1,25,469 మంది నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందన్నారు. వీరికి వంద గంటలపాటు శిక్షణ ఉంటుందని చెప్పారు. దీనిలో 15 గంటలు ఆడియో, వీడియో పాఠాలు, 40 గంటలు తరగతి గదిలో శిక్షణ, 45 గంటలపాటు అభ్యాసన ఉంటాయని వివరించారు. జులై 21 నుంచి మార్చి 15 వరకు మూడనెలలపాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో వంద రోజులపాటు శిక్షణ పొందడం ద్వారా విద్యావంతులుగా మారడంతోపాటు, ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యులుగా కూడా రూపొందిస్తారని తెలిపారు. పదిమంది నిరక్షరాస్యులకు ఒక వలంటీర్ టీచర్ ద్వారా వారి గ్రామంలోనే అంగన్‌వాడీ కేంద్రం లేదా కమ్యూనిటీ కేంద్రంలో సాయంత్రం 5 నుంచి 7 గంటలు మధ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకొని అక్షరాస్యులుగా మారాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ కోరారు. శిక్షణా కార్యక్రమం గురించి అక్షరాంధ్ర జిల్లా నోడల్ ఆఫీసర్ ఎ.వేణుగోపాల్ వివరించారు. ఈ సమన్వయ కమిటీ సమావేశంలో మెప్మా పిడి చిట్టిరాజు, విద్యాశాఖ ఎడి అరుణజ్యోతి, స్వర్ణగ్రామం, స్వర్ణవార్డు జిల్లా అధికారి రోజారాణి, సమన్వయకర్త అశోక్, డిఆర్‌డిఏ డిపిఎం రవి, వివిధ శాఖల ప్రతినిధులు, వయోజనవిద్యాశాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

నెలాఖరులోగా జనగణన పూర్తి చేయాల్సిందే

ఈ నెలాఖరులోగా జనగణన ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వానికి తావుండకూడదని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ అధికారులను ఆదేశించారు. గడువు పెంచే అవకాశం లేదని తెలిపారు. శుక్రవారం తన ఛాంబర్లో జనగణన పై వివిధ శాఖల అధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. నిర్ణీత గడువులోగా జనగణనను ముగించడానికి అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా క్షేత్రస్థాయి పరిశీలన సమయంలో తాళం వేసి ఉన్న ఇళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఆయా ఇళ్లను మరోసారి సందర్శించి అక్కడ నివసించే వారి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. తాత్కాలిక వలసలను కూడా గుర్తించి వివరాలు నమోదు చేయాలని సూచించారు. అలాగే విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లు, అనాథ శరణాలయాలు, ఆశ్రమాలు తదితర సంస్థలకు వెళ్ళి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఏ ఒక్క ఇల్లూ, ఏ ఒక్క వ్యక్తి వివరాలు కూడా నమోదు కాకుండా విడిచిపెట్టకూడదని ఆయన నొక్కి చెప్పారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకున్నప్పటికీ, కొంతమంది నుంచి మళ్ళీ వివరాలను నమోదు చేస్తున్నారని, అలా కాకుండా వారివద్ద కోడ్ తీసుకుంటే సరిపోతుందని అన్నారు. వివిధ శాఖల సమన్వయంతో ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి తగిన మార్గదర్శకాలు అందిస్తూ పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ సేధు మాధవన్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ సిహెచ్ సత్తిబాబు, పలువురు జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బయో డైవర్సిటి వేడుకల్లో జీవ వైవిధ్యం డాక్యుమెంటరీ చిత్రం విడుదల

విశాఖ ఎంవిపి కాలని, మే 22,(మనసులో మాట).
నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ నిర్వహణలో ప్రపంచ పర్యాటకుల మన్ననలు పొందిన వెబ్ ఛానల్ టీవీ టూరిజం ఏఐ నిర్మాణ సారథ్యంలో ప్రముఖ దర్శకుడు జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత, రచయత డాక్టర్ మణి భూషణ్ దర్శకత్వంలో జీవ వైవిధ్యం లఘు చిత్రం విడుదల చేశారు. డాల్ఫిన్ నేచర్ కంజర్వేటివ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎం.రామ మూర్తి మరియు ఇతర ముఖ్య అతిథులు బ్రహ్మ కుమారి రామేశ్వరి అక్కయ్య , జాతీయ
జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, వినియోగదారుల సంఘం అధ్యక్షుడు చదలవాడ ప్రసాద్, చిరంజీవి తదితరుల చేతులమీదుగా పెద వాల్తేరు రాణిచంద్ర మణి దేవి హాస్పిటల్లో ఏర్పాటైన బయోడైవర్సిటీ పార్క్ సెమినార్ హాల్ లో జరిగిన వేడుకల్లో భాగంగా టీవీ టూరిజం ఏఐ వెబ్ ఛానల్ లో అంగరంగ వైభవంగా విడుదల చేసారు .

ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు డాక్టర్ మణి భూషణ్ మాట్లాడుతూ సమస్త జీవకోటి ఈ భూమిపై నివసించే హక్కును కలిగివున్నాయని, అలాగే ప్రతి జీవరాశి ఈ భూమి మీద ఉంటేనే జీవ వైవిధ్యాన్ని పాటించి సమస్త మానవాళి మనుగడకు , జీవనానికి ఉపయోగమని తెలిపారు. అందులో జలచరాలు, పక్షులు, జంతువులు, మొక్కలు, ప్రకృతి అన్ని కూడా ఈ భూమిమీదే ఉన్నాయన్నారు. వీటన్నింటి ఉనికిని మానవుడు కాపాడే దిశగా అడుగులు వేయడమే జీవ వైవిధ్య మన్నారు. ప్రకృతిని ప్రేమించి, ప్రకృతిని కాపాడండి అనే నినాదం అందరి మదిలో ఉద్యమ స్ఫూర్తి కలగాలని పిలుపు నిచ్చారు. ఈ చిత్రం ద్వారా విశాఖపట్నంలో ఉన్న బయో డైవర్సిటీ పార్క్ ను కళ్ళకు కట్టినట్టుగా లఘు చిత్రం ద్వారా రూపొందించామని, ఉత్తమ తెలుగు వాఖ్యానంతో ప్రపంచ పర్యాటకులకు దీన్ని అందించామన్నారు. ఈ బయోడైవర్సిటీ పార్క్ వివరాల కోసం 9848418582 అనే హెల్ప్ లైన్ ద్వారా సమాచారం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్రం ఎడిటర్ నీరజ, హీరో ఆదిత్య భూషణ్ , టీవీటూరిజం టీం జ్యోతి, షీలా, ప్రవీణ, కాశీ, ఉమా, పూర్ణిమ, బయో డైవర్సిటి పార్కు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన మ్యాజిక్ కాజా గారిషో చిన్నపిల్లలను బాగా అలరించింది.

"ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించిన కర్రోతు బంగార్రాజు

వినతులపై తక్షణ స్పందన

నెల్లిమర్ల,మే 22, మనసులో మాట:భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ ఉ నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు తన నివాసంలో ముఖ్యమంత్రి ఆదేశానుసారం "ప్రజా దర్బార్" అనే కార్యక్రమాన్ని నిర్వహించి కార్యకర్తలు,ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వినతులలో భూ సమస్యలు,సిసి రోడ్లు, కాలువలు, ఎలక్ట్రికల్, గత ప్రభుత్వంలో ఉపాధి కోల్పోయిన బాధితుల సమస్యలు గ్రామాల్లో మౌలిక వసతుల సమస్యలు,గత ప్రభుత్వంలో రీ-సర్వే వలన జరిగిన పొరపాట్లు మరియు ఎయిర్పోర్ట్ లో ఉపాధి కోసం పెట్టుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం బంగార్రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని. అనేక సమస్యలపై తమ వద్దకు వచ్చి అందించిన వెనుసుల ద్వారా వారి సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

గిరిజనుల ముంగిట సమస్యల పరిష్కార వేదిక

ఐటీడీఏ పీఓ ఆర్.వైశాలి

పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 22 : ద
ఐటీడీఏ పార్వతీపురం పరిధిలోని గిరిజనుల సమస్యల పరిష్కారం కోసమే గిరిజన సమస్యల పరిష్కార వేదిక అని ప్రాజెక్ట్ అధికారి ఆర్.వైశాలి తెలిపారు. శుక్రవారం స్థానిక గిరిమిత్ర హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని గిరిజనుల నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ గిరిజన సమస్యల పరిష్కార వేదికకు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి మొత్తం 12 వినతులు నమోదయ్యాయి. ఈ సందర్భంగా పీఓ వైశాలి గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల నుండి వచ్చిన ప్రతి సమస్యను అత్యంత ప్రాధాన్యతతో, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యల పరిష్కారంలో ఐటీడీఏ ఎల్లప్పుడూ ముందుంటుందని, గిరిజనులు ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సిబ్బంది, పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

సంస్కారం కోసం వైసిపి నాయకులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది : ప్రసాదుల ప్రసాద్

విజయనగరం,
మే 22 (మనసులో మాట) :
టిడిపి జిల్లా అధ్యక్షుడు, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జునను చూసి వైఎస్ఆర్సిపి నాయకులు సంస్కారం నేర్చుకోవాలని టిడిపి విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాదుల లక్ష్మీవరప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగార్జునకు సంస్కారం నేర్పాల్సిన అవసరం వైఎస్ఆర్సిపి నాయకులకు లేదన్నారు. ఆయన తల్లి మృణాళిని జిల్లాలో మంత్రిగా ఉన్నప్పుడు కూడా ఆయన ఎంతో విలువలతో, గౌరవంగా, సాంప్రదాయంగా ఉన్నారని ఆయన చూసి మీరే నేర్చుకోవాలని సూచించారు.

ప్రతిపక్ష
నేత స్థాయిలో ఉన్న బొత్స సత్యనారాయణ తన స్థాయిని తగ్గించుకోవద్దని నాగార్జున సూచించారని దానికి చీపురుపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు లేనిపోని రాద్ధాంతం చేయడం అర్ధ రహితంగా ఉందన్నారు. వైఎస్ఆర్సీపీ నాయకులు చిల్లర వేషాలతోనే బొత్స సత్యనారాయణ స్థాయి తగ్గిపోతోంది తప్ప తమ నాయకుడు తగ్గించలేదని హితవు పలికారు. నాగార్జున వారి తల్లిదండ్రులకు పదవులు ఉన్నప్పుడు కూడా ఎలాంటి అవినీతి చేయకుండా విలువలతో కూడిన సేవలు అందించారని అన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు మాదిరిగా అవినీతికి పాల్పడలేదని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కళా వెంకటరావు గారు ప్రజాస్వామ్య పాలన అందిస్తున్నారు కాబట్టి వైసిపి నాయకులు మాట్లాడలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. బొత్స సత్యనారాయణ ను నాగార్జున సిద్ధాంత పరంగా విమర్శలు చేస్తున్నారు తప్ప వ్యక్తిగతంగా విమర్శలు చేయడం లేదని స్పష్టం చేశారు. సిద్ధాంత పరమైన విమర్శలను కూడా స్వాగతించలేని వైఎస్ఆర్సీపీ నాయకులు అర్థం లేని ఆరోపణలు చేస్తూ తప్పించుకునే ధోరణిలో మాట్లాడుతున్నారని అన్నారు. నాగార్జున విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్నారు కాబట్టి ఆయన వ్యాఖ్యలు చూసి వైఎస్ఆర్సీపీ నాయకులు భయాందోళనలు చెందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గంటా రవి, అల్తి

బంగారుబాబు,
పీతల కోదండరాం, పాసి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో ఆరోగ్యానికి పెను ముప్పు

డిఎంహెచ్ఓ డా. భాస్కరరావు

పార్వతీపురం మనసులో మాట , మే22: మాదక ద్రవ్యాల వ్యసనాలతో శారీరక, మానసిక ఆరోగ్యానికి పెను ముప్పు వాటిల్లుతుందని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. ఈ మేరకు మాదక ద్రవ్యాల వ్యసన పరుల జిల్లా పునరావాస కేంద్రాన్ని (డిడిఎసి) ఆకస్మికంగా సందర్శించారు. ఇంతవరకు ఎంతమందిని డీ అడిక్షన్ కేంద్రంలో చేర్చారు , వారికి అందజేస్తున్న వైద్య సేవలు, కౌన్సెలింగ్ ప్రక్రియలు, పర్యవేక్షణ అంశాలపై అక్కడ సిబ్బందితో సమీక్షించి రికార్డులు పరిశీలించారు. డిశ్చార్జ్ సమయానికి వారి వ్యసన అలవాట్ల పట్ల ఏమేరకు విముఖత చూపుతున్నారు, ఆరోగ్యం మెరుగు తీరుపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఆల్కహాల్, గంజాయి, గుట్కా మొదలగు మాదక ద్రవ్యాల వ్యసనాల బారిన పడిన వారిని త్వరగా గుర్తించి జిల్లా పునరావాస కేంద్రంలో చేర్చి ఆరోగ్యవంతులుగా తీర్చి దిద్దడంతో వారితోపాటు వారి కుటుంబ జీవన ప్రమాణాలు మెరుపడతాయన్నారు. కొన్ని లక్షణాలతో వీరిని గుర్తించవచ్చు అన్నారు. ముఖ్యంగా అస్పష్టమైన ప్రసంగం, సమన్వయలోపం, ఏకాగ్రత సమస్యలు, అసంకల్పిత కంటి కదలికలు, నిద్రమత్తు, నిరోధం లేకపోవడం. వీరికి డీ అడిక్షన్ కేంద్రంలో తగు కౌన్సెలింగ్, వైద్య సేవలు, సైకో థెరపీ లతో వారి ఆరోగ్యం మెరుగుతో పాటు, వ్యసనాలకు దూరంగా ఉండే స్థితి కల్పించే లక్ష్యంగా కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు, ప్రోగ్రాం అధికారి డా. సూర్య కౌశిక్, చైతన్య భారతి ఎన్.జీ.ఓ సిబ్బంది కౌన్సిలర్ వరప్రసాద్ , అకౌంటెంట్ వెంకటలక్ష్మి, ఏ.ఎన్.ఎమ్ గోవిందమ్మ తదితరులు ఉన్నారు.

క్లోరినేషన్ చేసిన త్రాగునీరును ప్రజలుకు సరఫరా చేయాలి

ఎన్. రాయవరం, మే 22,(మనసులో మాట): ఎన్. రాయవరం. మండలంలోని రక్షిత త్రాగునీటి వనరులను నిర్ణీత సమయంలో శుభ్రం చేసి,క్లోరినేషన్ చేసిన తర్వాత మాత్రమే ప్రజలకు త్రాగు నీరు సరఫరా చేయాలని డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ సూచించారు.శుక్రవారం మండలంలోని దార్ల పూడి గ్రామ పంచాయతీలో గల త్రాగు నీటి సరఫరా వనరులను,పారిశుధ్య పనులు ను ఆయన పరిశీలించారు. ప్రతి పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ప్రణాళికా బద్ధంగా పంచాయతీ పాలన నిర్వహించాలని, ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజల నుంచి పంచాయతీ లో అందిస్తున్న వివిధ రకాల సేవలపై అభిప్రాయ సేకరణ జరుగుతున్నందున ప్రజలతో సమన్వయం చేసుకుని సానుకూల స్పందన సాధించాలని ఆయన కోరారు. దార్ల పూడి గ్రామ పంచాయతీలో దగ్గర ఉండి త్రాగు నీటి వనరులను క్లోరినేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

పశుసంవర్ధకశాఖ డిడిగా డాక్టర్ రెడ్డి కృష్ణ బాధ్యతలు స్వీకరణ

గంట్యాడ, మే 22 (మనసులో మాట): పశు సంవర్ధక శాఖ గంట్యాడ సబ్ డివిజన్ సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న డాక్టర్ రెడ్డి కృష్ణ శుక్రవారం జిల్లా పశుసంవర్ధక శాఖఇంచార్జి డిప్యూటీ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు జిల్లా పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ గా పనిచేసిన దామోదర్ పదోన్నతి పై బదిలీ కావడంతో, ఖాళీ అయిన ఆస్థానంలో గంట్యాడ సబ్ డివిజన్ ఏడి డాక్టర్ రెడ్డి కృష్ణను నియమించారు. ఈ మేరకు పశు సంవర్ధక శాఖ జిల్లాఇంచార్జి డిప్యూటీ డైరెక్టర్ గా విజయనగరంలో డాక్టర్ రెడ్డి కృష్ణ బాధ్యతలు స్వీకరించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన పశుసంవర్ధక శాఖ ఇంచార్జి డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రెడ్డి కృష్ణ కు ఆ శాఖ సిబ్బంది పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

పోక్సో కేసులో నిందితుడికి 3సం. రాలు జైలు శిక్ష

ఎస్సై ఎస్.చిరంజీవి

ఎచ్చెర్ల,మే 22 , (మనసులో మాట): శ్రీకాకుళం జిల్లా జే.ఆర్.పురం పోలీసు స్టేషన్‌లో నమోదైన పోక్సో చట్టం కేసులో నిందితుడికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ గౌరవ పోక్సో జిల్లా కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించిందని పోలీసులు మీడియాకు తెలియజేశారు.

కేసు వివరాల ప్రకారం, రణస్థలం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన 17 సంవత్సరాల బాలికను అదే మండలం టెక్కలి గ్రామానికి చెందిన కోనేటి నవీన్ ప్రేమ పేరుతో వెంటపడి వేధించేవాడు. ఈ విషయాన్ని నిందితుడు తల్లిదండ్రులకు తెలియజేయగా, వారు నిందితుడిని మందలించారు.అనంతరం బాలిక తన బంధువులతో కలిసి విశాఖపట్నం బీచ్‌కు వెళ్లిన సందర్భంగా తీసుకున్న ఫోటోలను నిందితుడు మార్ఫింగ్ చేసి, తాను మరియు బాలిక కలిసి దిగిన ఫోటోలుగా చూపిస్తూ, తనను వివాహం చేసుకోకపోతే వాటిని నెట్ (సోషల్ మీడియా)లో ప్రచారం చేస్తానని బెదిరించాడు.

ఈ వేధింపులను తట్టుకోలేక బాధిత బాలిక 24-08-2019 తేదీన ఉదయం ఇంట్లో ఉన్న చీమల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి జే.ఆర్.పురం ఎస్ఐ బి. అశోక్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, అనంతరం ఎస్ఐ ఈ. శ్రీనివాసరావు దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేశారు.విచారణ సందర్భంగా బాధితురాలి తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి జి.వి.ఎస్.యు. విశాలాక్షి వాదనలు వినిపించారు. కేసులోని సాక్ష్యాధారాలను పరిశీలించిన గౌరవ పోక్సో కోర్టు న్యాయమూర్తి శ్రీమతి ఎన్. సునీత గారు నిందితుడు కోనేటి నవీన్ నేరం చేసినట్లు రుజువైనందున శుక్రవారం (22-05-2026) తీర్పు వెలువరించారు

తీర్పు ప్రకారం నిందితుడికి:

ఐపిసి సెక్షన్ 354-డి కింద 2 సంవత్సరాల సాధారణ జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో 3 నెలల అదనపు సాధారణ జైలు శిక్ష. ఐపిసి సెక్షన్ 506 కింద 1 సంవత్సరం సాధారణ జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో 3 నెలల అదనపు సాధారణ జైలు శిక్ష విధించారు.ఈ శిక్షలు ఏకకాలంలో అమలులో ఉంటాయని కోర్టు స్పష్టం చేసింది. కాగా, ఈ కేసులోని ఏ-2, ఏ-3 నిందితులపై ఉన్న అభియోగాలను కోర్టు కొట్టివేసింది.

కుష్ఠువ్యాధి బాధితులకు మానవీయ సాయం

పుట్టినరోజు వేడుకల్లో దాతృత్వాన్ని చాటుకున్న పతివాడ కుటుంబం

నెల్లిమర్ల, మే 22, మనసులో మాట న్యూస్ : పుట్టినరోజు వేడుకలను కేవలం సంబరంగానే కాకుండా, సమాజానికి ఉపయోగపడే రీతిలో జరుపుకోవడం అభినందనీయం. తమ కుమార్తె పతివాడ అనిషా పుట్టినరోజు మరియు అత్తగారి మరణానంతర స్మృత్యర్థం (వర్ధంతి), కొండగుపాం తెలుదేశం పార్టీ నాయకులు పతివాడ గోవిందరావు - అన్నపూర్ణ దంపతులు కుష్ఠువ్యాధి బాధితులకు అండగా నిలిచారు.

లెప్రా సొసైటీ ద్వారా కుష్ఠువ్యాధి బాధితులకు అవసరమైన ప్రత్యేక పాదరక్షల తయారీకి ఈ దంపతులు రూ. 10 వేల విరాళాన్ని అందజేశారు. లెప్రా సొసైటీ ఫండ్‌రైజింగ్ ఎగ్జిక్యూటివ్ లెంక రమణకు ఈ చెక్కును అందజేస్తూ, గత రెండేళ్లుగా తాము ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు పతివాడ గోవిందరావు దంపతులు తెలిపారు. కేవలం పాదరక్షలే కాకుండా, నిరుపేదలకు అన్నదానం, చీరల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను కూడా చేపట్టారు.

దాతల సహకారం ఎంతో అవసరం

ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ, "కుష్ఠువ్యాధి బాధితుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయం. దాతలు ముందుకు వచ్చి ఇలాంటి సేవా సంస్థలకు అండగా నిలవాలి" అని పిలుపునిచ్చారు.

లెప్రా సొసైటీ సేవలు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న లెప్రా సొసైటీ ఫండ్‌రైజింగ్ ఎగ్జిక్యూటివ్ లెంక రమణ మాట్లాడుతూ.. 2009 నుండి జిల్లా మహారాజా

ఆసుపత్రిలోని రిఫరల్ సెంటర్ ద్వారా కుష్ఠువ్యాధి మరియు ఫైలేరియా బాధితులకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. బాధితుల పట్ల సమాజంలో ఉన్న చులకన భావాన్ని పోగొట్టి, వారికి భరోసా కల్పించడంలో దాతల సహకారం కీలకమని ఆయన పేర్కొన్నారు.

గ్రామాలకు "స్వచ్ఛ రథం"

- ప్లాస్టిక్ ఇస్తే నిత్యవసరాలు- ప్రజల సహకారంతో స్వచ్ఛ గ్రామం

- వాలాసి పంచాయతీ కార్యదర్శి శ్యామ్

అనంతగిరి, (మనసులో మాట):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ రథాలు గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించి, బదులుగా నిత్యావసర సరుకులు అందిస్తూ పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర ఇస్తున్నాయని పంచాయతీ కార్యదర్శి శ్యామ్ అన్నారు.శుక్రవారం వాలాసి గ్రామంలో స్వచ్ఛ రదం ద్వారా నిత్యజీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలతో పాటు, ప్రాక్టికల్‌గా ప్రజలను ఆకర్షించే విధంగా 'స్వచ్ఛ రథాలు'ను ఉపయోగించుకుంటూ ఇంటింటికీ పొడి చెత్త సేకరించి, దానికి బదులుగా నిత్యావసర సరుకులను పంపిణీ చేసారు.

'చెత్తకు సరుకులు' విధానం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు అన్నారు.

చెత్తను సరిగ్గా తూకం వేసి, మార్కెట్ ధర ప్రకారం విలువ నిర్ణయించి, సరుకులు పంపిణీ చేస్తారని తద్వారా గ్రామాలు ప్లాస్టిక్ రహితంగా, స్వచ్ఛంగా మారుతాయని వ్యర్థాల నుండి సంపద సృష్టి జరుగుతుందని పేర్కొన్నారు.

మండలకేంద్రం నుంచి ప్రతి గ్రామంలో షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛ రథం పంపిస్తామని ప్రజలు సక్రమంగా వినియోగించుకోవాలని ప్రజల సహకారంతో కాలుష్యాన్ని తగ్గించి, గ్రామాలను ఆరోగ్యకరమైన ప్రదేశాలుగా మార్చుకోవచ్చని కార్యదర్శి అన్నారు.

అనంతరం పీఎం జన్మన్ పై పీవీటీజీ లకు ప్రత్యేక

దృష్టి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వాటిలో సూర్యగార్ సోలార్, పీవీటీజీ గృహాలు అనేక 11రాకలైన సంక్షేమ పథకాలను వివరించి తెలియ పరిచారు ప్రత్యేకంగా గ్రామంలో మెడికల్ క్యాంప్ కూడా ఏర్పాటు చేశారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సేంబి సన్యాసి రావు, బాకా గురుమూర్తి, టీడీపీ నాయకులు నేగాలి సుందర్ రావు, వాలాసి గ్రామాకమిటి అధ్యక్షులు బాకా నాగేష్ సాంబే లచ్చన్న సచివాలయం సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ తౌడన్న, సర్వేర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బి60 ఏళ్లలో అభివృద్ధి గౌతు కుటుంబానిదే..

మద్యం సిండికేట్‌దే సంపద సృష్టి..ఐదేళ్ల వైసీపీ పాలనపై చర్చకు సిద్ధమా?

- 60 ఏళ్లలో ఒక్క పరిశ్రమ తేలేదు.. గౌతు కుటుంబం మాత్రం వేల కోట్ల ఆస్తులతో అభివృద్ధ- బాటిల్‌పై రూ.20 అదనంగా దోపిడీ.. ఇదేనా చంద్రబాబు చెప్పిన సంపద సృష్టి?- జగనన్న కాలనీలు, కిడ్నీ రీసెర్చ్ కేంద్రం, సుజలధారపై బహిరంగ చర్చకు వైసీపీ సవాల్- ఖరీఫ్‌లో వరి విత్తనాలు ఇస్తారా.. రైతులపై లాఠీ చార్జి చేయిస్తారా? ప్రభుత్వానిదే బాధ్యత- పీఏసీఎస్‌లో అవినీతి ఉంటే విచారణకు ఆదేశించాలి.. తలాతోక లేని ఆరోపణలు వద్దులి

పలాస, మే 22 మనసులో మాట సంపద సృష్టిస్తామంటూ.. మద్యం బాటిల్‌పై రూ.20 దోచుకోవడమేనా పాలన?60 ఏళ్లలో గౌతు కుటుంబం వేల కోట్లు సంపాదించింది.. పలాస ప్రజలు మాత్రం వలస బాట పట్టారు!గన్, డాక్టర్ అప్పలరాజును విమర్శించే నైతిక స్థాయి మీకు లేదు.. ముందు అభివృద్ధి చూపండి!రైతుకు విత్తనం ఇస్తారా.. పోలీసుల లాఠీ చూపిస్తారా? కూటమి సర్కారు తేల్చాలి!కూటమి ప్రభుత్వ రథసారథి చంద్రబాబు నాయుడు సంపద సృష్టిస్తామని గొప్పలు చెబితే, అది పలాస నియోజకవర్గంలో మద్యం సిండికేట్ ద్వారా పేదల రక్తం తాగడంలా ఉందని వైఎస్ఆర్‌సీపీ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం పలాస ప్రగతి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్‌సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, పట్టణ అధ్యక్షులు శిష్ట గోపి మాట్లాడారు.

"ఈ ప్రాంతాన్ని తాత గౌతు లచ్చన్న నుంచి తండ్రి గౌతు శివాజీ వరకు, ఇప్పుడు కుమార్తె గౌతు శిరీష వరకు 60 ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయినా ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేకపోయారు. దీంతో ఉపాధి లేక మన యువత, శ్రమ-జీవులు ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారు. కానీ గౌతు కుటుంబం మాత్రం వేల కోట్ల రూపాయల ఆస్తులు కూడబెట్టుకుని అభివృద్ధి చెందింది. ప్రజల జీవన ప్రమాణాలు మాత్రం ఏమాత్రం మెరుగుపడలేదు. ఇదేనా మీరు చెప్పే అభివృద్ధి?" అంటూ వారు ప్రశ్నల వర్షం కురిపించారు.

"చంద్రబాబు సంపద సృష్టిస్తామంటే పలాసకు పరిశ్రమలు వచ్చి వలసలు ఆగుతాయని ప్రజలు ఆశించారు. కానీ జరుగుతున్నది ఏమిటి? నిరుపేదలు తాగే మద్యం బాటిల్‌పై రూ.20కి పైగా సిండికేట్లు అదనంగా వసూలు చేస్తున్నారు. పేదవాడి బలహీనతను క్యాష్ చేసుకోవడమేనా సంపద సృష్టి? కూటమి రెండేళ్ల పాలనలో అభివృద్ధి అంటే భూకబ్జాలు, చెరువుల ఆక్రమణలు, గ్రావెల్, మట్టి మాఫియా, అధిక ధరల మద్యం విక్రయాలే కనిపిస్తున్నాయి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వైసీపీ ఐదేళ్ల పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ ఎమ్మెల్యే గౌతు శిరీషకు సవాల్ విసిరారు. "నిరుపేదలకు జగనన్న ఇండ్ల కాలనీలు ఇచ్చాం. మరి మీ రెండేళ్ల పాలనలో ఒక్క నిరుపేదకైనా సెంటు భూమి ఇచ్చారా? డాక్టర్ సీదిరి అప్పలరాజు కృషితో రూ.70 కోట్లతో పలాస కిడ్నీ రీసెర్చ్ కేంద్రం, రూ.700 కోట్లతో హిరమండలం నుంచి ఇచ్చాపురం వరకు వైయస్సార్ సుజలధార ప్రాజెక్టు తెచ్చాం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కేటీ రోడ్డు ఆధునికరణ, మందస రోడ్డు, నువ్వలరేవు నుంచి పలాస డబల్ రోడ్డు, 68 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్, జగనన్న స్మార్ట్ సిటీ, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు.. ఇవన్నీ శాశ్వత అభివృద్ధి పనులు. మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పండి. లేదంటే మా ప్రాజెక్టుల దగ్గర ఫోటోలకు ఫోజులివ్వడం ఆపండి" అని ఎద్దేవా చేశారు.

"వచ్చే ఖరీఫ్ సీజన్‌లో రైతాంగానికి వరి విత్తనాలు సకాలంలో సరఫరా చేస్తారా? లేక గతంలో లాగా పోలీసుల చే లాఠీ చార్జి చేయిస్తారా.. అన్న అనుమానం రైతుల్లో ఉంది. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు అందించాలి" అని డిమాండ్ చేశారు.

పలాస పీఏసీఎస్‌పై ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు. "2005 నుంచి 2024 వరకు అవినీతి జరిగిందని తలా తోక లేని దుష్ప్రచారం చేయడం సరికాదు. ఒకవేళ అవినీతి జరిగి ఉంటే విచారణకు ఆదేశించాలి. అంతేకానీ తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దు. పీఏసీఎస్ భవన నిర్మాణానికి, స్థల సేకరణకు గౌతు శివాజీ గానీ, గౌతు శిరీష గానీ ఒక్క ఇటుక కూడా సాయం చేయలేదు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే భవనం పూర్తయింది" అని స్పష్టం చేశారు.

"కేంద్రీయ విద్యాలయం తెచ్చామని గొప్పలు చెప్పుకోవడం కాదు. వైసీపీ హయాంలోనే ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడు కింద ఆధునికీకరించాం. వైయస్ జగన్‌ను, డాక్టర్ అప్పలరాజును విమర్శించే నైతిక అర్హత మీకు లేదు. అభివృద్ధిలో పోటీ పడండి.. తిట్ల పురాణంతో కాలక్షేపం చేయకండి. హామీలు అమలు చేయకపోతే పలాస ప్రజలు గుణ-పాఠం చెబుతారు" అని హెచ్చరించారు.

పెదబయలు లో పేరుకుపోయిన చెత్త వ్యర్థాలు

జెసిబి ట్రాక్టర్ తో చెత్త తొలగింపు....

పెదబయలు మే 22 మనసులో మాట : పెదబయలు మండల కేంద్రంలోని వారపు సంత పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో ఎస్ డి.శ్యాంసుందర్ ఆధ్వర్యంలో జేసీబీ. ట్రాక్టర్ సహాయంతో తొలగించారు. సీతగుంట పంచాయతీ పరిధిలో సేకరిస్తున్న చెత్తను ప్రస్తుతం ఈ వారపు సంత ఆవరణలోనే డంప్ చేస్తున్నారని, దీనికి శాశ్వత పరిష్కారంగా డంపింగ్ యార్డు కోసం స్థలాన్ని కేటాయించాలని సంబంధిత రెవెన్యూ అధికారులను కోరడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. స్థల సేకరణ పూర్తయితే ఈ సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందన్నారు. అప్పటివరకు వారపు సంత ఆవరణలో చెత్త సమస్య తలెత్తకుండా వారం వారం పారిశుధ్య పనులు చేపడతామని, సంతకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే సంత రోజున వ్యాపారులు, గిరిజన రైతులు విక్రయాలు ముగించుకున్నాక వదిలేసే ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లను ప్రత్యేకంగా సేకరిస్తామని పేర్కొన్నారు.

...ఉత్సవాలకు ముందస్తు చర్యలు...

ఈ నెల 24 నుంచి 26 వరకు పెదబయలులో జరగనున్న శ్రీ మోదకొండమ్మ తల్లి ఉత్సవాల నేపథ్యంలో, ఎక్కడా పారిశుధ్య సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో వెల్లడించారు. ఈ పారిశుధ్య కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సత్యప్రసాద్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ రావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రణస్థలంలో ఈదురు గాలుల బీభత్సం

భయంతో రోడ్డుపై జనం పరుగులు

మే 22, ఎచ్చెర్ల, (మనసులో మాట)

రణస్థలంలో ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. హైవేపై ఫ్లైఓవర్ పనులు జరుగుతుండడంతో రోడ్డుమీద దుమ్ము దూళి సుడిగాలులతో ఒక్కసారిగా జనాలపై విరుచుకుపడ్డాయి. అంతవరకు నిశ్శబ్దంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా జనాలను భయపెట్టింది. ఏ వైపు నుంచి హోర్డింగులు, ఇంటి పైకప్పులు, స్తంభాలు, విద్యుత్ వైర్లు మీద పడతాయేమోనని భయంతో రోడ్డుపై జనం పరుగులు తీశారు. పట పట మని కొట్టుకుంటున్న చిరిగిపోయిన ఫ్లెక్సీల శబ్దాలు రోడ్డుపై నడిచే వారిని బెంబేలెత్తించాయి. మన మీదే పిడుగులు పడుతున్నాయకునేంతగా దిక్కులు పిక్కటిల్లెలా గుండెలదిరిపోయే ఉరుముల శబ్దాలకు పక్కనే ఉన్న షాపుల్లో దాక్కున్నారు. ఉదయం అంతా ఉక్క పోతతో నిశ్శబ్దంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా ప్రజలంతా ఉలిక్కిపడేలా మారిపోయింది. ఈ పరిస్థితుల్లో ప్రజలు రోడ్డు మీదకు గాని, బహిరంగ ప్రదేశాల్లో గాని సంచరించడం అంత సురక్షితము కాదని, వాతావరణ శాఖ సమాచారం. ఇదే అదనగా కరెంటు కోతతో దోమలమాతతో రాత్రంతా జాగారం చేయవలసి వస్తుందేమోనని ప్రజలు కలవర పడుతున్నారు.

అన్నదాన సేవలపై భక్తుల ప్రశంసలు

విశాఖపట్నం, మనసులో మాట మే 21. విశాఖపట్నం కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ నడుమ ఎంతో శుభ్రతతో ఆ తీ మ్మ య్య ం త్ తో కొనసాగుతున్నాయి. దర్శనం అనంతరం భోజనశాలకు వెళ్లిన భక్తులకు రుచికరమైన పరిశుభ్రమైన భోజనాన్ని మర్యాదపూర్వకంగా వడ్డిస్తున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ బోర్డు నాగ సుధ స్వయంగా భోజనశాల వద్దకు వచ్చి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులతో మాట్లాడి భోజనాల నాణ్యత సిబ్బంది సేవా విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ సేవా కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. అలాగే భోజనాల సూపర్వైజర్ అనురాధ కూడా సిబ్బందితో కలిసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలను పర్యవేక్షిస్తూ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. పరిశుభ్రత ఆహార నాణ్యత భక్తులకు అందుతున్న సేవలపై నిరంతరం శ్రద్ధ చూపుతూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. అంతేకాకుండా సాధారణ భక్తుల మాదిరిగానే నాగ సుధా అక్కడే భోజనం చేయడం అందరినీ ఆకట్టుకుంది. భక్తుల పట్ల సమాన భావంతో వ్యవహరిస్తూ సేవా కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న అధికారుల తీరుపై భక్తులు అభినందనలు వ్యక్తం చేశారు.

ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి గని శెట్టి

పరవాడ మే 22(మనసులో మాట)

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తానం గ్రామంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని శుక్రవారం పని ప్రదేశంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి సరిపడ నిధులు కేటాయించకపోవడంతో గ్రామీణ పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో అమలులో ఉన్న విధానాలను మార్చడం వల్ల కార్మికులకు పని దొరకడం కష్టమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫేస్ యాప్ విధానం కారణంగా నెట్‌వర్క్ సమస్యలతో కార్మికులు గంటల తరబడి పనిస్థలాల్లో వేచి ఉండాల్సి వస్తోందన్నారు. అలాగే వేసవి కాలంలో కార్మికులకు సమ్మర్ అలవెన్స్, మంచినీటి సౌకర్యం, మెడికల్ కిట్లు, టెంట్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రతి కుటుంబానికి 200 రోజుల పని కల్పించి, రోజుకు రూ.700 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, పని కోరిన ప్రతి కార్మికుడికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, పార్వతి, లక్ష్మి, రమణమ్మ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నక్కపల్లి, మే 22 (మనసులో మాట) : సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఇనస్పెక్టర్ జె. మురళి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కాగిత గ్రామంలో సైబర్ మోసాలు, యాంటీ డ్రగ్స్, మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మురళి మాట్లాడుతూ ఫేక్ లోన్ యాప్స్ ఓటిపి మోసాలు సోషల్ మీడియా వల్ల జరిగే దుష్ప్రభావాలను మహిళలకు వివరించారు. అలాగే క్రికెట్ గ్రౌండ్ వద్ద యువతతో సమావేశమై ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్ మాదకద్రవ్యాల వినియోగం ఇతర చెడు అలవాట్ల వల్ల యువత భవిష్యత్తు, ఆరోగ్యం నాశనమై పోతున్నాయన్నారు. ముఖ్యంగా మహిళలను గౌరవించడంతో పాటు వారి భద్రతను కాపాడాల్సిన అవసరం యువత పైనే ఉందన్నారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారం డ్రగ్స్ రవాణా సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని సీఐ మురళి సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఎస్సై షాహిబా అంజుమ్ గ్రామ పెద్దలు పోతంశెట్టి బాబ్జి, అడపా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా యలమర్తి నర్సింగరావు

పరవాడ మే 22, (మనసులో మాట) అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకెలపాలెం గ్రామానికి చెందిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ వ్యాపారవేత్త , ఆర్థికవేత్త స్నేహశీలి అయిన యలమర్తి నర్సింగరావు ను ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమించారు. అనకాపల్లి జిల్లాలో జరిగిన సమావేశంలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య సభ్యుల సమక్షంలో తీర్మానం చేసి నిర్ణయం తీసుకున్నారు. బెల్లాల పెంటబాబు విశాఖ జిల్లా అధ్యక్షులు గా నియమించారు.

యలమంచిలి టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్

-ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన మాజీ ఎంపీ పప్పల చలపతిరావు

యలమంచిలి టౌన్ , మే 22, మనసులో మాట,

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రజా దర్బార్‌లో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు ముఖ్య అతిథిగా హాజరై, ప్రజల నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. స్థానికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అర్జీదారుల సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లి శివన్నారాయణ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, క్లస్టర్ ఇంచార్జి బొద్దపు శ్రీనివాసరావు,పట్టణ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి ,వార్డుల అధ్యక్షులు గుర్రాల రాము, యల్లపు గోపి, పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పెదబయలు కుంతుర్ల లో బైతిన్‌అంకలో సమ్మర్ క్రికెట్ టోర్నీ ప్రారంభం...

పెదబయలు మే 22 మనసులో మాట :మండలంలోని కుంతుర్ల పంచాయతీ బైతిన్లంక గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన వేసవి (సమ్మర్) క్రికెట్ టోర్నమెంట్ వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పంచాయతీ మాజీ సర్పంచ్ వం తాల రామన్న ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి టోర్నీని అధికారికంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ ఈ నెల 21 నుంచి 23 వరకు మూడు రోజుల పాటు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రామన్న మాట్లాడుతూ.. గిరిజన యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, స్నేహభావం పెరగడమే కాకుం డా శారీరక దృఢత్వం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ టోర్నీలో గెలుపొందిన విన్నర్ జట్టుకు రూ.20 వేలు, రన్నర్ జట్టుకు రూ.10 వేలు, మూడో స్థానం. లో నిలిచిన జట్టుకు రూ.5 వేల నగదు బహు మతితో పాటు ఆకర్షణీయమైన ట్రోఫీలను అందిం చనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో వంతాల చిట్టిబాబు, మనుగూరు బాబుజీ, మాజీ సర్పంచ్ వంతాల చిన్నారావు, కొండపల్లి రాంబాబు, కొర్ర మాధవరావు, ఆనందరావు తదిత రులు పాల్గొన్నారు...

హనుమంతరావును మర్యాదపూర్వక కలసిన తోట నగేష్

పాయకరావుపేట మే 22 మనసులో మాట- తెలంగాణ ప్రభుత్వ సలహాదారుని గా నియమింతంలైన హనుమంతరావును శుక్రవారం జనసేన పార్టీ నేత జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం చేతికిచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

సీసీ రోడ్లు మరమత్తులు

చేయించిన సర్పంచ్ పంచదార్ల పైడిరాజు

అచ్యుతాపురం మే 22 మనసులో మాట. : ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం మోసయ్యపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ పంచదార్ల పైడిరాజు సొంత నిధులతో గ్రామంలో గుంతల గల రోడ్లను శుక్రవారం గొంతులను పూడ్చి రోడ్లో మరుమత్తలను దగ్గరుండి పనులు చేయించారు అనకాపల్లి అచ్యుతాపురం రోడ్లు విస్తరణలో భాగంగా వాహనాలు దారు మళ్లింపులు ఈ సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి అచ్యుతాపురం హైస్కూల్ నుండి వాటర్ ట్యాంక్ దుర్గాలమ్మ గుడి ధర్మ కాలనీ మీదుగా ఎలమంచిలి జాతీయ రహదారి వరకు ఉన్న గుంతలను పూడ్చి కాంక్రీట్ లో మరమ్మత్తులు చేయించారు.

మహానాడు ను డిజిటల్ ఆన్ లైన్ లో విజయవంతం చేద్దాం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర

అనకాపల్లి ప్రతినిధి, మే 22 (మనసు లో మాట): అనకాపల్లి నియోజకవర్గం లో ఈనెల 27, 28 తేదీ లలో వర్చువల్ (డిజిటల్ ఆన్ లైన్ విధానం)గా నిర్వహించనున్న మహానాడు ను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర అన్నారు.

అనకాపల్లి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద క్యాంపు కార్యాలయం లో శుక్రవారం టిడిపి ముఖ్య నాయకులు తో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఇంధన పొదుపు పాటిస్తూ ఆదర్శంగా నిలవాలని సంకల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మహానాడు పండుగను ప్రతి నియోజకవర్గంలో క్లస్టర్ వారీగా డిజిటల్ పద్ధతిలో హైబ్రిడ్ విధానంలో నిర్వహించాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం ఎంతో అభినందనీయమన్నారు.

దేశంలోనే తెలుగుదేశం పార్టీ ఆదర్శంగా నిలవాలని బాబు తీసుకున్న ఈ నిర్ణయానికి అనుగుణంగా, అనకాపల్లి నియోజకవర్గంలో ఈ నెల 27, 28 తేదీలలో వర్చువల్‌గా నిర్వహించనున్న మహానాడు కార్యక్రమం విజయవంతం చేయలన్నారు. ప్రతి క్లస్టర్‌లోని నాయకులు సమన్వయంతో పని చేసి మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరూ డ్రెస్ కోడ్ పాటించాలని,రెండు రోజులు జరిగే కార్యక్రమాలలో పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొణతాల రత్నకుమారి, భోగలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ చైర్మన్ కాంద్రేగుల సత్యనారాయణ, వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు,రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెదుళ్ల సూర్యప్రభ, గౌరీ పీఏసీఎస్ డైరెక్టర్ కాంద్రేగుల చిన్న, నూకాంబిక దేవస్థానం డైరెక్టర్ మారిశెట్టి శంకరావు, సంతోషిమాత దేవస్థాన మాజీ చైర్మన్ దాడి వాసు,మళ్ళ గణేష్, పొలమరశెట్టి చందు,పీలా రమణరావు, దాడి రామగోవింద, ఎండకుర్తి అప్పలరాజు, దాడి వెంకట అప్పారావు, పెంటకోట శ్రీనివాసరావు,శరగడం శాంతారాం, కాంద్రేగుల సురేష్, చదరం శివ అప్పారావు,వానపల్లి కోటేశ్వరావు, రామోజీ శ్యామ్ సుందర్, కైచెర్ల లోకేష్, జొన్నాడ సురేష్, కొరిబిల్లి నాయుడు, కనకరావు,పెంటకోట వరప్రసాద్,పెట్ల శ్రీను,ఎండపల్లి శేఖర్,నంద్యాల గణేష్,ఆళ్ళ రవికుమార్,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

24న 17 కేంద్రాల్లో యూపీఎస్సీ ప్రిలిమ్స్-2026 పరీక్ష

ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి-పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ

విశాఖ సిటీ ..మే 22 (మనసులో మాట) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష-2026ను ఈ నెల 24న ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఈ మేరకు పరీక్షల ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 17 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 7,763 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని, పరీక్షలు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు పేపర్-2గా రెండు సెషన్లలో నిర్వహించనున్నారని కావున పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ఫర్నిచర్, సీసీ కెమెరాలు తదితర సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సిబ్బంది సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు బందోబస్తు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మెటల్ డిటెక్టర్లు, లో పవర్ జ్యామర్లు ఏర్పాటు చేయడంతో పాటు మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు సహా ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను పూర్తిగా నిషేధించినట్లు గుర్తు చేశారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందే కేంద్రాలకు చేరుకోవాలని, ఈ-అడ్మిట్ కార్డులో పేర్కొన్న కేంద్రంలోనే పరీక్షకు అనుమతిస్తారని తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా గుర్తింపు కార్డు తీసుకురావాలని ఆమె సూచించారు.

ఇదిలా ఉండగా పరీక్షల సమన్వయ బాధ్యతలను జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వరనాయుడు నిర్వర్తించనుండగా, రాష్ట్ర ప్రభుత్వ పరిశీలకురాలిగా జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, యూపీఎస్సీ పరిశీలక అధికారిగా సౌరభ్ సింగ్ నియమితులయ్యారు. సమావేశంలో డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, యూపీఎస్సీ ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో అంబులెన్స్ లేక నరకయాతన పడుతున్న పేషెంట్లు

జిల్లా కలెక్టర్ మరియు పాడేరు ఐటిడిఏ పిఓ చొరవతో,రెండు అంబులెన్సు, ఒక 108 అంబులెన్స్ తో పేషెంట్లకు కేజీహెచ్ లో తరలింపు....

పెదబయలు మే మనసులో మాట : పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఎమర్జెన్సీ కేసులను కేజీహెచ్ లో రిఫరల్ చేయాలంటే అంబులెన్స్ లేక నరకయాతన పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు వారు మాట్లాడుతూ:1) కిముడు లింగన్న 60 సంవత్సరాలు తలకి ప్రాబ్లం, మరియు ఆర్ట్ ప్రాబ్లం తో ఉదయం 10 గంటలకు కేజీహెచ్ రిఫరల్ రాశారు. అదేవిధంగా 2)కాదేలి చంటిబాబు 31 సంవత్సరాలు పచ్చ కామెర్లు, లివర్, కిడ్నీ ప్రాబ్లం ఉదయం 10 కేజీహెచ్ లో గంటలకు రిఫరల్.3) తమర్బా హరి 55 సంవత్సరాలు కాళ్లు రావటం లేదు నిన్న కేజీహెచ్ లో రిఫరల్ చేశారు ఈరోజు రాత్రి ఆరు గంటల వరకు అంబులెన్స్ లేదు జిల్లా కలెక్టర్ మేడం మరియు పిఓ కి ఫోన్ చేయటంతో వెంటనే స్పందించి రెండు అంబులెన్సులు ఒక 108 అంబులెన్స్ ఏర్పాటుచేసి కేజీహెచ్ లో రిఫరల్ చేశారు. పాడేరు ఐటిడిఏ పిఓ చొరవ చాలా అభినందనీయం నాలుగైదు సార్లు ఫోన్ చేసి అంబులెన్స్ వచ్చిందా లేదా అని స్వయంగా ఫోన్ చేసి అడిగి తెలుసుకుని, డిఎంహెచ్ఓ ఆఫీస్ నుంచి ఫోన్ వచ్చిందా లేదా మరియు డాక్టర్లు ఫోన్ చేశారా లేదా అని 10, 20 నిమిషాలకు ఫోన్ చేసి అడిగి తెలుసుకోవడం పాడేరు ఐటిడిఏ పిఓ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

25 నుండి జూన్ 4 వరకు పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు-డి.ఆర్.ఓ ఎం.విశ్వేశ్వర నాయుడు ఆదేశాలు

విశాఖ సిటీ... మే 22(మనసులో మాట)
ఈ నెల 25వ తేదీ నుండి జూన్ 4వ తేదీ వరకు నిర్వహించనున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.విశ్వేశ్వర నాయుడు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో 10 వ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధించిన అధికారుల తో సమీక్ష సమావేశంనిర్వహించారు . ఈ సమావేశంలో డిఆర్ఓ మాట్లాడుతూ పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 5,583 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, అందులో 3,692 మంది రెగ్యులర్ విద్యార్థులు, 972 మంది ప్రైవేట్ విద్యార్థులు, 919 మంది ఒకేషనల్ ఇంటర్ విద్యార్థులు ఉన్నట్లు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణ

కోసం జిల్లాలో 21పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, 144 సెక్షన్ అమలు చేయాలని పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఉన్న ఫోటో జిరాక్స్ కేంద్రాలను తప్పనిసరిగా మూసివేయాలని సూచించారు.
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాల రవాణా, ఫ్లయింగ్ స్క్వాడ్ విధులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.
విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకునేలా ఆయా రూట్లలో బస్సులు నడపాలని ఏపీఎస్ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్ , ఆర్టీసీ రీజినల్ మేనేజర్ అప్పలనాయుడుతో పాటు పోలీసు శాఖ, జివిఎంసీ, వైద్య ఆరోగ్యశాఖ, ఏపీఎస్ఆర్టీసీ, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెదబయలు మత్స్యగెడ్డ కాదు.. మృత్యుగెడ్డ!

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి ఇద్దరూ పిల్లల్ని కాపాడి నాగేశ్వరావు మృతి ...

పెదబయలు మే 22 మనసులో మాట : చేపల వేటకు వెళ్లి, నీటిలో మునిగిపోతున్న ఇద్దరు చిన్నారుల ప్రాణాలు కాపాడిన ఒక తండ్రి.మండలంలో చోటుచేసు కుంది. ప్రత్యక్ష సాక్షులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు.. మండలంలోని సీతగుంట పంచాయతీ ముసిడిపుట్టు గ్రామానికి చెందిన వంతాల నాగేశ్వర రావు (35) గుత్తులపుట్టు వారపు సంతకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చారు. భోజనం చేసిన తర్వాత మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో తన కుమారుడు వంతాల వరుణ్, మేనల్లుడు పసుపుల సాత్విక్ ను వెంటబెట్టుకుని పెదబయలు సమీపంలోని ఆంధ్రా-ఒడిశా సరిహద్దు మత్స్యగెడ్డ వంతెన వద్దకు వెళ్లారు. ఒడిశా సరిహద్దు ప్రాంతం వైపు నుంచి గెడ్డలోకి దిగి వలతో చేపలు పడుతున్నారు. మధ్యాహ్నం 3:30 గంటల సమయం లో చిన్నారులిద్దరూ గెడ్డ ఒడ్డున దిగి ఈత కొడుతుం డగా, ఒక్కసారిగా లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతం లోకి వెళ్లి మునిగిపోసాగారు. గమనించిన నాగేశ్వర రావు తక్షణమే స్పందించి, ప్రాణాలకు తెగించి వారిద్ద రినీ పట్టుకుని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. అయితే, పిల్లలను కాపాడే క్రమంలో ప్రవాహ వేగానికి నాగేశ్వర రావు నీటిలో మునిగిపోతూ గల్లంతయ్యాగు. పిల్లల అరుపులు విని కొంత దూరంలో చేపలు పడుతున్న మిగతా వారు వచ్చేసరికే నాగేశ్వరరావు నీటిలో కొట్టు కుపోయాడు. ప్రమాద సమాచారం తెలియడంతో భార్య ఈశ్వరమ్మ, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా రోదిం చడం అక్కడున్న వారిని కలచివేసింది.లభ్యం కాని ఆచూకీ మత్స్యగెడ్డలో గల్లంతైన నాగేశ్వరరావు కోసం స్థాని కులు నాటు పడవల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ మృతదేహం లభ్యం కాలేదు. చీకటి పడటంతో ప్రస్తుతానికి గాలింపు నిలిపివేశారు. ప్రమాద ఘటన స్థలంలో తెల్లవారుజామున నాగేశ్వరావు బయటపడింది ఆ ప్రదేశంకు తహసీల్దార్ త్రినాథరావు నా యుడు, ఎంపీడీవో ఎస్ డి శ్యాంసుందర్, డీటీ రంగారావు. రెవెన్యూ సిబ్బంది పరిశీలించాలి.తరచూ ప్రమాదాలు..పెదబయలు మత్స్యగెడ్డలో తరచూ ఇలాంటి ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయి. గత నెల 12వ తేదీన సీకరి పంచాయతీ పన్నెడ గ్రామానికి చెందిన ముగ్గురు చిన్నారులు ఈతకు వెళ్లి ఇదే మత్స్యగెడ్డలో మునిగి మృ త్యువాత పడ్డారు. ఆ ఘటన మరవక ముందే మరో వ్యక్తి గల్లంతు కావడం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వేసవిలో గెడ్డలో నీరు తగ్గడంతో గిరిజ రులు కేవలం ప్రమాదాలు జరిగినప్పు డే కాకుండా, నులు చేపల వేటకు ఎక్కువగా వెళ్తుంటారని, అధికా ముందస్తుగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి అవగా హన కల్పించాలని స్థానికులు కోరుతున్నారు..

కరువు సంభవిస్తే అధికారులు ఎదుర్కొనందుకు సిద్ధంగా ఉండాలి

తాసిల్దార్ అంబేద్కర్

రావికమతం మే 22(మనసులో మాట): వర్షా బావ పరిస్థితి వలన కరువు సంభవించని యెడల అధికారులు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని తాసిల్దార్ అంబేద్కర్ కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల రెవెన్యూ కార్యాలయంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ ఏడాది తక్కువ వం-ష్పాతం ఎక్కువ అడగాలిపులు ఉష్ణోగ్రతలు నమోదయ్య అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తుందన్నారు. ఏ కారణం చేతన కరువు పరిస్థితులు ఎదురైన పక్షంలో వ్యవసాయ అధికారులు ప్రత్యామ్నాయ పంటలకు సాగుకు రైతులను చైతన్యవంతులు చేయాలని సూచించారు. భూగర్భ జలాల కనిష్ట స్థాయి ఉన్న గ్రామాలు గుర్తించి త్రాగునీటికి ఇబ్బందులు ఎదురవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామీణ అధికారులను కోరారు. పశుగ్రాసం, నీరు పశు వులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక అధికారులకు తెలిపారు. భూగర్భ జలాలు కనిష్ట స్థాయికి చేరుకోవడం ఎండల తీవ్రత వలన ఎదురయ్యే అంటూ వ్యాధులు ప్రబలకొండ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జాగ్రత్త వహించాలన్నారు. కొద్దిపాటి వర్షం కూడా వృధా కాకుండా భూమిలోకి ఇంకేందుకు చెరువులు సాగునీటి కాలువలో పూడిక తీయంచాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్, డిప్యూటీ తాసిల్దార్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు..

రామస్వామి దేవాలయంలో

సుందరకాండ హవనం నకు పూర్ణాహుతి

నెల్లిమర్ల, మే 22, మనసులో మాట న్యూస్ :
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీరామస్వామి వారి దేవస్థానం,రామతీర్థం నెల్లిమర్ల మండలం శ్రీ రామ స్వామి వారి దేవాలయం యాగశాలలో పుష్యమి నక్షత్రం పురస్కరించుకొని సుందరకాండ హవనము నకు పూర్ణహుతి. శ్రీరామ స్వామి దేవాలయం లో, యాగశాలలో గత నెల అనగా ఏప్రిల్24వ తేది నుండి ఈరోజు వరకు యాగశాలలో నిర్వహించిన సుందరకాండ హవనమునకు పుష్యమి నక్షత్రం పురస్కరించుకొని ఈరోజు యాగశాలలో రామాయణం లో పట్టాభిషేకం సర్గ హవనం చేసి పూ-ర్ణహుతి కార్యక్రమం వైదిక సిబ్బంది నిర్వహించారు.తర్వాత ఉ త్సవమూర్తులు వద్ద నిత్యకల్యాణం వైదిక సిబ్బంది చేసారు.ఈకార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి.. సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

"డ్రగ్స్ వద్దు - ఆటలే ముద్దు" అవగాహన కార్యక్రమం

పోలీస్ కమిషనర్ శంఖబ్రత యువతకు క్రీడల పిలుపు

విశాఖ సిటీ మే 22(మనసులో మాట):నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత సంకల్పం కొనసాగింపులో భాగంగా మహారాణిపేట సిఐ దివాకర్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచి క్రీడలవైపు ప్రోత్సహించేందుకు "డ్రగ్స్ వద్దు -- ఆటలే ముద్దు"అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.డాబాగార్డెన్స్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ముఖ్య అతిథులుగా పాల్గొని యువతకు మార్గదర్శనం చేశారు.ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, విద్యార్థులు, యువత సానుకూల దిశగా ముందుకు సాగాలని సూచించారు.కార్యక్రమంలో 450 మంది క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్ కిట్లు,102 మంది వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు,30 మంది యువతులకు రింగులు,250 మంది పేద మహిళలకు చీరలు సిపిహౌశంఖబ్రత బాగ్చి, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ వస్తువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, మహిళలు కలిపి సుమారు 1000 మంది పాల్గొన్నారు. పోలీసు అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు, యువజన ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఆపరేషన్ క్లీన్ స్లీప్ కు నేడు శ్రీకారం : కమిషనర్

శ్రీకాకుళం, మే 22 (మనసులో మాట) : రాష్ట్రంలో పారిశుద్ధ్యం మె-రుగుదలకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నేటి నుంచి జూన్ 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని శ్రీకాకుళం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సెవెన్ రోడ్ జంక్షన్ వద్ద శనివారం ఉదయం 6 గంటలకు ప్రారంభిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ హనుమంతు కూర్మారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, ప్రజా ప్రతినిధులు, ఎన్జీవోస్, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొంటారని పేర్కొన్నారు. శ్రీకాకుళం ప్రజలందరూ కూడా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా నగర కమిషనర్ పిలుపునిచ్చారు.మొదటివారం రోజులు నగరంలోని రోడ్స్ ఉ బ్లాక్ స్పాట్స్ క్లీనింగ్ చేయడం ఎల్లో ఉ రెడ్ స్పాట్స్ క్లీనింగ్ చేయడం జరుగుతుందని వివరించారు. రెండవ వారంలో మురుగునీటి కాలువలు, వరద నీటి కాలువలలో పూడిక తొలగించడం, మూడో వారంలో చెత్త వర్గీకరణ పై ప్రజలకు అవగాహన, వాణిజ్య ప్రాంతాలలో ప్రత్యేక పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టడం, నాలుగో వారంలో సామూహిక మరుగుదొడ్లు నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అనకాపల్లి ఏ.ఎం.ఏ.ఎల్. కళాశాలలో ప్రాంగణ ఎంపిక

అనకాపల్లి ప్రతినిధి, మే 22 (మనసు లో మాట):
అనకాపల్లి ఏ.యం.ఏ.ఎల్. కళాశాలలో శుక్రవారం ప్రాంగణ ఎంపిక లు జరిగాయి. "డైరీయింగ్ అనిమల్ హస్బండరీ" మరియు "అగ్రికల్చర్" శాఖల నుండి విద్యార్థులు చిరంజీవి, దుర్గాప్రసాద్, తనూజ్, మహేంద్ర, శ్యామ్, ఆనందకుమార్, ఉదయ్ కిరణ్, లోవబాబు, రాజు, రాజీవ్, దుర్గాప్రసాద్, భానుప్రసాద్, వరలక్ష్మి, భారతి, మానస తదితర 15 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు. తమిళనాడు రాష్ట్రంలోని "హోసూర్" హెడ్ క్వార్టర్ నుండి అనగా డాక్టర్ బి.వి.రావు స్థాపించిన వెంకటేశ్వర హేచరీస్ నుండి కె. ముకుంద, హెచ్ ఆర్ మేనేజర్ మరియు డాక్టర్ విజయ్ ల ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష పెట్టి, ఆ తరువాత మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. జయబాబు తెలిపారు. ఈ సందర్భంగా వర్తక సంఘ ప్రెసిడెంట్ తమ్మన రఘుబాబు, గౌరవ కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణరావు (పెదబాబు), అదనపు వైస్ ప్రెసిడెంట్ దాడి శ్రీనివాసరావు, ట్రెజరర్ కోరుకొండ వెంకట శరత్, కళాశాల గవర్నింగ్ బాడీ ప్రెసిడెంట్ శ్రీధరాల కృష్ణ పేర్రాజు, కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు, సూపరింటెండెంట్ పి. అనురాధ, వివిధ శాఖాధిపతులు, స్టాఫ్ డాక్టర్ రూప సుధా, డాక్టర్ శ్వేత, జి.మానస తదితర విద్యార్థులను అభినందించారు.

జనాభా కంటే సంక్షేమంపైనే ప్రభుత్వాల దృష్టి

యం. సోమేష్ కుమార్(ఆల్ ఇండియా ఆదివాసి స్వయం పాలన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు

గూడెం/ సీలేరు మే 22(మనసు లో మాట).
ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "పిల్లల్ని కనండి... నగదు ప్రోత్సాహం అందిస్తాం" అంటూ మూడో బిడ్డ పుడితే రూ.30 వేలు, నాలుగో బిడ్డ పుడితే రూ.40 వేలు ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో స్పందించి...
దేశంలో పెరుగుతున్న జనాభా, నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అసమానతలు వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత కావాలని పేర్కొన్నారు.ప్రజలకు సరైన ఉపాధి అవకాశాలు, నాణ్యమైన విద్య, వైద్యం, గృహ సదుపాయాలు మరియు మహిళలకు భద్రత కల్పించకుండా కేవలం ఎక్కువ మంది పిల్లలను కనాలని ప్రోత్సహించడం సమాజాన్ని మరింత పేదరికం వైపు నెట్టే ప్రమాదం ఉంది.మహిళలు కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధికి కీలక శక్తి అని, అలాంటి మహిళలను కేవలం జనన యంత్రాలుగా చూడడం సమంజసం కాదు.కార్పొరేట్ లాభాల కోసం లేదా రాజకీయ ప్రయోజనాల కోసం మహిళల ఆరోగ్యం, హక్కులు, స్వేచ్ఛలను బలి చేయకూడదన్నారు.మహిళల నిర్ణయాలకు గౌరవం ఇవ్వాలని, కుటుంబ నియంత్రణ, మహిళా సాధికారత, ప్రజల జీవన ప్రమాణాల పెంపు ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.అందువల్ల ప్రభుత్వాలు జనాభా పెంపు కంటే ప్రజల సంక్షేమం, ఉపాధి, విద్య, ఆరోగ్యం వంటి ప్రాథమిక అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని యం. సోమేష్ కుమార్(ఆల్ ఇండియా ఆదివాసి స్వయం పాలన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు)

వివాద, సమస్యల రహిత గ్రామాల నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయం

"వన్ మంత్ - వన్ కానిస్టిట్యూయెన్సీ-ఫోర్ విజిట్స్" ప్రారంభంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు-ఆనందపురం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన కలెక్టర్, ఎమ్మెల్యే-అధికారులు మరింత శ్రద్ధతో పనిచేసి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలి --జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్-రెవెన్యూ, రెవెన్యూయేతర సమస్యలపై

161 వినతులు సమర్పించిన ప్రజలు

విశాఖ సిటీ మే 22(మనసులో మాట
వివాద, రెవెన్యూ సమస్యల రహిత గ్రామాల నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "వన్ మంత్ – వన్ కానిస్టిట్యూయెన్సీ – ఫోర్ విజిట్స్" కార్యక్రమం శుక్రవారం భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రారంభమైంది. ప్రజల రెవెన్యూ సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఆర్డీవో సంగీత్ మాధుర్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రజల వద్దకే జిల్లా స్థాయి అధికారులు వెళ్లి సమస్యలను స్వీకరించి పరిష్కరించడం ద్వారా వేగవంతమైన సేవలు అందుతాయని తెలిపారు. ఇప్పటికే నిర్వహించిన "వన్ మంత్ -- వన్ విలేజ్" కార్యక్రమం మంచి ఫలితాలను ఇచ్చిందని గుర్తుచేశారు. వారం వారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కు ఇది అదనపు బలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవటం ద్వారా విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.
జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ మాట్లాడుతూ ప్రతి



నియోజకవర్గంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి నాలుగు దఫాలుగా అధికార యంత్రాంగం సందర్శిస్తుందని తెలిపారు. ప్రతి సోమవారం అందుతున్న వినతుల్లో అధిక భాగం రెవెన్యూ సమస్యలేనని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి వద్దకే వెళ్లి పరిష్కారం చూపడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. నెల్లూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించిన ఈ విధానం మంచి ఫలితాలను ఇచ్చిందని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్ తో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వినతుల స్వీకరణ అనంతరం కలెక్టర్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. రెవెన్యూ, నాన్–రెవెన్యూ ఫిర్యాదులను వేర్వేరుగా వర్గీకరించాలని, నాన్–రెవెన్యూ అంశాలను పీజీఆర్ఎస్‌లో నమోదు చేయించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ, పరిష్కార నివేదిక దశలవారీగా చేపట్టాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో పారదర్శకత ఉండాలని, తీసుకున్న చర్యలను ఫిర్యాదుదారులకు స్పష్టంగా తెలియజేయాలని పేర్కొన్నారు. అధికారులు మరింత శ్రద్ధతో పనిచేసి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.

161 వినతులు సమర్పించిన ప్రజలు

ఆనందపురం వేదికగా నిర్వహించిన వన్ మంత్ – కానిస్టిట్యూయెన్సీ–ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలపై 161 వినతులు సమర్పించారు. వాటిలో రెవెన్యూకు సంబంధించి 95 వినతులు ఉండగా, జీవీఎంసీ, పోలీసు, హౌసింగ్, సంక్షేమ పథకాలకు సంబంధించి 66 వచ్చాయి. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, భీమిలి ఆర్డీవో, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.
కార్యక్రమంలో పీజీఆర్ఎస్ నోడల్ అధికారి టి. గోవిందు, భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, డ్వామా పీడీ నిర్మలాదేవి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, సమాచార శాఖ డీడీ సదారావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంట కాలువల అభివృద్ధి పేరుతో లక్షలాది నిధులు పక్కదారి

సంబంధిత అధికారులు, కూటమినేతలపై చర్యలు కై డిమాండ్.....

అనకాపల్లి రూరల్, మే 22 (మనసులో మాట): అనకాపల్లి పట్టణము, మండలంలో వ్యవసాయ పంట కాలువల అభివృద్ధి పేరుతో లక్షల రూపాయలు కాజేసిన అధికారులు, కూటమి నేతలు ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే అనుచరులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ అనకాపల్లి మండల కమిటీ డిమాండ్ చేసింది. సిపిఎం నేత గంట శ్రీరామ్ మాట్లాడుతూ అనకాపల్లి మండలంలో వ్యవసాయ పంట కాలువలు పేరుతో లక్షలాది రూపాయలు కాజేసిన అధికారులు, కూటమి నాయకులు పై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ అనకాపల్లి మండల కమిటీ ఆందోళన చేపట్టింది. 15 కాలువలు, జంగిల్స్ తొలగింపు, పూడిక తీతలు పేరుతో 1.37 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రోక్లైనర్ తో అక్కడక్కడ తూతూ మంత్రంగా పనులు జరిపారని, అవికూడా న్యాయశాఖ పనులేనని వారు విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే అందదండ్రులతో కూటమి నాయకులు, అధికారులు కుమ్మకై ఆ నిధులను కాల్ చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు చేయించిన తరువాత కనీసం వర్షం పడితే నీరు కూడా ఆ కాలువల ద్వారా వెళ్లే పరిస్థితి లేదని, అలాంటిది పనుల నిమిత్తం కోటి 30 లక్షలు ఏ విధంగా ఖర్చు చేశారని, వాటికి అధికారులు ఏ విధంగా బిల్లులు చేశారని ప్రశ్నించారు. నిబంధనలు ప్రకారం 10 లక్షలు పైన టెండర్లు పిలవాలని, అలా పిలవకుండా నిబంధనను ఉల్లంఘించారన్నారు. పక్క ప్రణాళిక, కుట్రతో టెండర్ల పిలవాల్సి వస్తుందని, కాలవలను ముక్కలు ముక్కలుగా చేసి వర్క్ లను కావలసినవారికి కేటాయించారని ఆరోపించారు. కాలువల అభివృద్ధి బూచిగా చూపించి నిధులు దోచేశారన్నారు. అనకాపల్లి పట్టణంలో ఆక్రమణలు తొలగించాలన్నారు.
అనకాపల్లి జిల్లా పరిధిలో జిల్లా ఖనిజ విధులను (డిఎంఎఫ్) ఈ పంట కాలువలకు ఏ విధంగా కేటాయించారని ప్రశ్నించారు. ఎక్కడైతే నష్టపోతున్న గ్రామాలు ఉన్నాయో ఆ గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు ఖర్చు చేయవలసిన నిధులను, ముందుగానే ప్రణాళిక బద్ధంగా కాజాయాలని ఉద్దేశంతోనే ఈ పంట కాలువలకు కేటాయించడం జరిగిందన్నారు. ఇది పణాళిక బద్ధంగా జరిగిన కుంభకోణం అని దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని సిపిఎం కోరుతుందన్నారు. అధికారులు ముందస్తుగానే తుప్పలు తీయడానికి కాలవలు తీయడానికి సరైన ఎస్టిమేషన్ వేయాల్సి ఉన్నప్పటికీ అటువంటి ఫార్మాలిటీ పట్టించుకోకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరించారన్నారు. దీనికి సంబంధం ఉన్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, డబ్బులు కాజేసిన వారందరి పైన ఆర్ఆర్ యాక్ట్ ద్వారా నిధులను వసూలు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై మైనింగ్ వ్యవసాయ, మైనర్ ఇరిగేషన్ అధికారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కాళ్ళ తేలయ్యబాబు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

మన్యం జిల్లా ఏజెన్సీ లో వర్షం

ఉక్కపోత నుంచి ప్రజలకు ఉపశమనం

పాలకొండ, మే 22, మనసులోమాట: పార్వతీపురం మన్యం జిల్లా లో గత వారం రోజులుగా ఏజెన్సీ ప్రాంతంలో భానుడు భగభగ మండిపోయాడు. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పగలు ఎండ తీవ్రత, రాత్రిళ్లు ఉక్కపోతతో నిద్ర కూడా కరవైంది. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు మధ్యాహ్నం వేళ బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. చిన్నారులు, వృద్ధులు వడదెబ్బ బారిన పడతారేమోనని కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.ఈ పరిస్థితుల్లో ఇవాళ సాయంత్రం 6గంటల సమయంలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పు వచ్చింది. దట్టమైన మేఘాలు కమ్ముకొని, భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం దాదాపు గంటపాటు కురిసింది. కురుపాం మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మీపురం, వీరఘట్టం, పాలకొండ ప్రాంతాల్లో కూడా మోస్తరు నుంచి భారీ వర్షం పడింది.వారం రోజులుగా ఎండతో అల్లాడిన ప్రజలకు ఈ వర్షం ఎంతో ఉపశమనం కలిగించింది. వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "గత వారం

రోజులుగా నిద్ర లేదు, ఈరోజు వర్షం పడేసరికి హాయిగా ఉంది" అని స్థానికులు చెబుతున్నారు.

రాష్ట్రంలో తొలిసారిగా విశాఖలో ఖైదీలకు ఐటీ నైపుణ్య శిక్షణ ప్రారంభం

ఆఫీస్ అసిస్టెంట్ ఐటీ నైపుణ్య శిక్షణ ప్రారంభించిన జిల్లా కలెక్టర్

విశాఖ సిటీ..మే 22 (మనసులో మాట)

ఖైదీల పునరావాసం, సమాజంలో తిరిగి కలిసిపోయేందుకు ఉపయోగపడేలా ఆంధ్రప్రదేశ్ జైళ్లశాఖ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా "ఆఫీస్ అసిస్టెంట్" పేరుతో ఐటీ ఆధారిత నైపుణ్య శిక్షణా కోర్సును విశాఖపట్నం సెంట్రల్ జైలులో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ గురువారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ ఖైదీల కోసం వినూత్న సంస్కరణ కార్యక్రమాలను ప్రవేశపెట్టడంలో జైళ్లశాఖ, స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూషన్ విశాఖపట్నం చేస్తున్న కృషిని అభినందించారు. జైళ్లలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఖైదీల జీవితాలను మార్చడంలో, వారి భవిష్యత్తును పునర్నిర్మించుకోవడానికి సానుకూల అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు

ఖైదీలకు పరిశ్రమ ఆధారిత ఐటీ ఆఫీస్ మేనేజ్మెంట్ నైపుణ్యాలు అందించాలనే లక్ష్యంతో విశాఖపట్నం స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్హౌసహకారంతో ఈ కోర్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మొదటి బ్యాచ్‌లో 30 మంది ఖైదీలు పాల్గొంటున్నారని తెలిపారు. ప్రధానంగా రిమాండ్ ఖైదీలు, ముఖ్యంగా ఎన్డిపిఎస్‌హకేసులలో చిక్కుకున్న యువ ఖైదీలపై దృష్టి సారిస్తామన్నారు కోర్సు వ్యవధి 2 నెలలు ఉంటుందని, విజయవంతంగా పూర్తి చేసిన శిక్షణార్థులకు విశాఖ ఎస్టిఐ ద్వారా ధృవీకరణ పత్రం అందజేయ బడుతుందన్నారు. శిక్షణలో కంప్యూటర్ అప్లికేషన్లు, కార్యాలయ పరిపాలన, డిజిటల్ కమ్యూనికేషన్, కార్యాలయ పరికరాల నిర్వహణ, ఉపాధి నైపుణ్యాలు. దీనితోపాటు డిజిటల్ అక్షరాస్యత, కమ్యూనికేషన్ సామర్థ్యాలు, కార్యాలయ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపుదలపై చేస్తానన్నారు బోధన చేస్తారని తెలిపారు. దీని ద్వారా విడుదల తర్వాత ఖైదీల ఉపాధి అవకాశాలు, నిర్మాణాత్మక పునరావాసం మెరుగుపడతాయన్నారు.

కోర్సు ప్రారంభం అనంతరం కలెక్టర్‌హౌశిక్షణలో పాల్గొంటున్న ఖైదీలతో ముచ్చటించి, వారి ఆసక్తులు, ఆకాంక్షలు, స్వీయ అభివృద్ధి, పునరావాసం కోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనే సంసిద్ధత గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన భవిష్యత్తు నిర్మించు కునేందుకు ఈ శిక్షణను సమర్థవంతంగా ఉపయోగించు కోవాలని ఖైదీలను ప్రోత్సహించారు.

అనంతరం జైలు ప్రాంగణంలోని జైలు పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి విభాగాన్ని కలెక్టర్ సందర్శించారు. ఖైదీల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, సంస్కరణ కోసం నిర్వహిస్తున్న వివిధ వృత్తివిద్యా, పారిశ్రామిక, పునరావాస కార్యకలాపాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్య, వృత్తి శిక్షణ, సామర్థ్య పెంపు ద్వారా దిద్దుబాటు పరిపాలనపై శాఖ నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుందని, ఖైదీలను బాధ్యతాయుతమైన, నైపుణ్యం కలిగిన, స్వయం సమృద్ధి గల పౌరులుగా తీర్చిద్దడంపై దృష్టి సారిస్తుందని జైలు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎం.మహేష్ బాబు, డిప్యూటీ సూపరింటెండెంట్ సి.హెచ్. సూర్య కుమార్, విశాఖపట్నం స్కిల్ డెవలప్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

చిమ్మ చీకట్లు కమ్ముకున్న విజయనగరం

- భారీ వర్షానికి దెబ్బతిన్న విద్యుత్ లైన్లు- తెర్లాంలో విరిగిన విద్యుత్ స్తంభం- ఈదురు గాలులు, భారీ వర్షానికి విరిగిపడిన వృక్షాలు, విద్యుత్ స్తంభాలు- పినపెంకి - నెమలాం 33 కేవీ ప్రధాన విద్యుత్ లైన్‌కు తీవ్ర అంతరాయం- యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టిన రక్షణ, సాంకేతిక సిబ్బంది- ఒకటి రెండు గంటల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని సూపరింటెండెంట్ ఇంజనీర్ లక్ష్మణరావు వెల్లడి

విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 22:

విజయనగరం జిల్లాలో శుక్రవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులు, భారీ వర్షంతో కూడిన పిడుగులు బీభత్సం సృష్టించాయి.

వాతావరణంలో వచ్చిన అకస్మాత్తు మార్పుల వల్ల జిల్లాలోని అత్యధిక ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తెర్లాం ప్రభుత్వ వైద్యశాల సమీపంలో ప్రకృతి వైపరీత్యం కారణంగా భారీ నష్టం వాటిల్లింది. భారీ ఈదురు గాలుల ధాటికి ఒక పెద్ద వృక్షం ఒక్కసారిగా విద్యుత్ తీగలపై కూలిపోయింది.

ఈ ప్రమాదంలో పినపెంకి నుండి నెమలాం వెళ్లే 33 కేవీ ప్రధాన విద్యుత్ లైన్‌కు సంబంధించిన ఒక స్తంభం పూర్తిగా విరిగిపోయింది. ప్రధాన లైన్ దెబ్బతినడంతో తెర్లాం పరిధిలోని పరిసర ప్రాంతాలకు విద్యుత్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి.

జిల్లా వ్యాప్తంగా అంతరాయం ఏర్పడిన ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడానికి రక్షణ, సాంకేతిక సిబ్బంది తక్షణమే రంగంలోకి దిగారు. విరిగిపోయిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేసే పనులు వేగంగా జరుగుతున్నాయి. తెగిపోయిన లైన్లను సరిచేస్తూ, విద్యుత్ పునరుద్ధరణ పనులను సిబ్బంది యుద్ధప్రాతిపదికన చేపట్టారు.

ఈ ప్రమాదంపై తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ విజయనగరం సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ లక్ష్మణరావు స్పందించారు.

ప్రకృతి వైపరీత్యం వల్ల జరిగిన నష్టాన్ని వీలైనంత త్వరగా అధిగమించడానికి ప్రయత్నిస్తున్నామని అధికారిక ప్రకటన ద్వారా తెలిపారు.

రాబోయే ఒకటి రెండు గంటల్లోనే అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను యథాస్థితికి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితిని అర్థం చేసుకుని, వినియోగదారులు, ప్రజలు సిబ్బందికి పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు.

పదవ తరగతి లో ప్రతిభకనబర్చి అనకాపల్లి లో

ప్రధమ స్థానం లో నిలిచిన విల్లూరి తోరణి కి సత్కారం

రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత చే తోరణి కి అభినందన

అనకాపల్లి ప్రతినిధి, మే 21 (మనసు లో మాట):

అనకాపల్లి గవరపాలెం జీవీఎంసీ బాలికోన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విల్లూరి తోరని అనకాపల్లి మండలంలో ప్రథమ స్థానం, జిల్లా లో ఐదవ స్థానం లో నిలిచారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి లో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా తోరని కు ప్రశంస పత్రం, జ్ఞాపిక ను అందజేసి, అభినందించి ఘనంగా సత్కరించారు.

కాగా పదవ తరగతి లో అత్యంత ప్రతిభ కనబర్చి అనకాపల్లి మండల ప్రథమ స్థానం, జిల్లా లో ఐదవ స్థానం పొందిన తోరని ను పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతురులు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు, అనకాపల్లి డైట్ ఇంజనీరింగ్ కళాశాల పిఆర్ఓ విల్లూరి గోవిందరాజు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాలుగుప్రభుత్వ ఆసుపత్రుల్లో వడదెబ్బ బాధితులకు ప్రత్యేక ఏసీ పడకలు

విశాఖ సిటీ, మే 22(మనసులో మాట)

ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బకు గురయ్యే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డా.నరేంద్ర సింగ్ ఒక ప్రకటన లో తెలిపారు.

వడదెబ్బ లక్షణాలతో ఆసుపత్రులకు వచ్చే రోగుల చికిత్స కోసం ప్రత్యేకంగా ఏసీ పడకలను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మందులు, ఐవీ ఫ్లూయిడ్స్, ఆక్సిజన్ సదుపాయాలను సిద్ధంగా ఉంచామని తెలిపారు.. రోగులు వేడి తీవ్రత నుంచి త్వరగా కోలుకునేలా శీతల వాతావరణంలో చికిత్స అందించే విధంగా అగనంపూడి లో ఆసుపత్రిలో నాలుగు పడకల ఏసీ గదిని, గోపాలపట్నం భీమిలి, పెందుర్తి ఆసుపత్రులలో రెండు పడకలతో కూడిన ఏసి గదులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వడ దెబ్బ తగిలి వచ్చే రోగులకు తక్షణ చికిత్స అందించడం కోసం వైద్య సిబ్బందికి ప్రత్యేక సూచనలు జారీ చేశామని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో ఓ ఆర్ ఎస్ కార్నర్, మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వడదెబ్బ తగిలినట్లు ఎలాంటి లక్షణాలు కనిపించినా ఆలస్యం చేయకుండా వైద్యం సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రోగుల కోసం సేవ భావం కలిగిన స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ పంపిణీ కార్యక్రమం, ఆసుపత్రులకు ఎయిర్ కండిషనర్లు ,కూలర్లు, మినీ హాట్ అండ్ కోల్డ్ వాటర్ డిస్పెన్సర్లు డొనేట్ చేయాలని డిసిహెచ్ఎస్ కోరారు.

పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

క్యాడర్ మీటింగ్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కిమిడి కళా పిలుపు

ఎచ్చెర్ల,మే 22 (మనసులో మాట):

పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో ముందుకు సాగాలని మాజీ మంత్రివర్యులు, చీపురుపల్లి శాసనసభ్యులు గౌరవ శ్రీ కిమిడి కళా వెంకటరావు పిలుపునిచ్చారు. ఈరోజు చీపురుపల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన క్యాడర్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో ముఖాముఖి మాట్లాడి, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యత అని, వారందరికీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

ప్రతి ఒక్కరూ బిపి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

-ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజ్

విశాఖ సిటీ... మే 22 (మనసులో మాట):ఎలాంటి లాభపేక్షలేకుండా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కిమ్స్ హాస్పిటల్స్ సీతమ్మధార వారు ప్రజలకు 500 రూపాయలకు అతి తక్కువ ధరలో ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారని వెల్లడిస్తూహౌఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజ్ క్యాంపు కార్యాలయంలో ఇందుకు సంబంధించిన బీపీ చెకప్ డ్రైవ్ బ్రోచర్ ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవనశైలిలో భాగంగా బీపీ అనేది వస్తుందని అన్నారు. ప్రతి ఇంట్లో ఒకరు బీపీ సమస్యతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ బీపీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కిమ్స్ హాస్పిటల్స్ యాజమాన్యం 3వేలకు పైగా ఉన్న గుండె సంబంధిత ఆరోగ్య పరీక్షలను కేవలం 500 మాత్రమే చేస్తుందని తెలిపారు. ఈ సదుపాయం జూన్ 30 వరకు ఈ సదుపాయం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్స్ వైజాగ్ ఆర్సిఈఓ డాక్టర్. కె.నగేష్ , మెడికల్ డైరెక్టర్ డాక్టర్. గోపాల్ రాజు హాస్పిటల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.